

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 331 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 28, అక్టోబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# హామీల అమలులో.. ఆలస్యం !



- సంక్షేమ పథకాలు సగం మందికేనా
- రోజురోజుకు ప్రభుత్వ విలువలు పడిపోతున్నాయి
- పేద ప్రజలకు అందని ప్రభుత్వ హామీలు
- ఎవరి స్వార్థం వాళ్లే చూసుకుంటున్నారు
- ఆరు గ్యారంటీలతో అధికారాన్ని అధిరోహించారు
- సీఎం రేవంత్ రెడ్డి సామర్థ్యం తగ్గిపోతుంది
- బీహార్ ఎన్నికల క్యాంపెన్లో ఎక్కడ కానరాని తెలంగాణ నాయకుల పేర్లు : డాక్టర్ బరిగెల శివ



**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలుపరచడంలో తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుందని డాక్టర్ బరిగెల శివ విమర్శించారు. మత్రులందరు ఎవరి స్వార్థం వాళ్లే చూసుకుంటే ప్రజాసేవకు కట్టుబడి ఉండాల్సింది ఎవరన్నారు.అసెంబ్లీ సాక్షిగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను సంక్షేమ పథకాల రూపంలో అమలు పరస్తామని ప్రమాణ పూర్వకమైన హామీలు చేసి అట్టి హామీలను నెరవేర్చడంలో పూర్తిగా అలసత్వాన్ని,నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని దానివల్ల ప్రజా అగ్రహాన్ని చూడాల్సిన పరిస్థితులు వచ్చాయన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రాకముందు ప్రజల తరఫున ఎన్నో హామీలను నెరవేరుస్తామని ప్రజలకు అండగా ఉంటామని చెప్పి ఎన్నికలు అయిపోయాక అధికారం పొందగానే హామీల నెరవేర్పును ఇంచుమించు మరిచిపోయే విధంగా పాలన కొనసాగుతుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీపై ప్రజలు నమ్మకం కోల్పోతుండడంతో పాటు అధిక సంఖ్యలో ప్రజలు విసిగిపోతున్నారని గుర్తు చేశారు.రాష్ట్రంలో కేవలం మంత్రుల పనులు మాత్రమే అవుతున్నాయని వాటి వల్ల ప్రజల సేవకు పెద్ద స్థాయిలో విఘాతం కలుగుతుందన్నారు.ఎక్కడికక్కడే తగ్గిపోతున్న ప్రజాసేవ పట్ల నాయకులు అప్రమత్తం కావడంలేదని దానివల్ల ప్రజాప్రతినిధులు ప్రజా సమక్షంలో పలుచనవుతున్నారని ప్రజా వ్యతిరేకతను కూడగట్టుకోవాల్సిన పరిస్థితులు ఎదురయ్యాయన్నారు.కాంగ్రెస్ నాయకుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు అణిచివేయబడుతున్నారని ఇలాంటి ప్రజలు ఏలాంటి సంక్షేమాలు పొందుకో లేకుండా ఇబ్బంది పడుతున్నారని గుర్తు చేశారు.నిజంగా ప్రజలకు సేవ చేయాలని మనస్తత్వం కొంతమంది నాయకులకు మాత్రమే ఉందని మిగతా పార్టీలు ప్రజాసేవను ఎప్పుడో మరిచిపోయారని మండిపడ్డారు.8 మంది ఎంపీలు 8 మంది ఎమ్మెల్యేలు కలిగిన జాతీయస్థాయి కేంద్ర అధికార బిజెపి పార్టీ నేతలు ప్రజా సంక్షేమ అభివృద్ధి కొరకు నేరుగా నిధులు తీసుకువచ్చి సేవలు చేసుకునే అవకాశాలు ఉన్నప్పటికీ ప్రభుత్వాలను ప్రతిపక్షాలను తిట్టిపోసుకునే కార్యక్రమాలలో ఉంటున్నారే తప్ప కేంద్రం నుండి నిధులు

- మిగతా 2లో..



**డాక్టర్ బరిగెల శివ**

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## సుప్రీమ్ అధికారానికి సూటబుల్ అధికారి

- తెలంగాణ పోలీస్ శాఖలో పరిచయం అవసరం లేని పేరు సివి ఆనంద్ ఐపీఎస్
- పోలీసు సేవలకు ఊతం ఇవ్వడంలో తనకు తానే సాటి
- చిన్న రిమార్కు లేకుండా రాష్ట్ర పోలీసు వ్యవస్థను శాసించారు
- పోలీస్ అంటేనే సివి ఆనంద్ అనే ఖ్యాతిని సంపాదించుకున్నారు
- జై భీమ్ సంస్థను మనస్ఫూర్తిగా అభినందించిన హెూం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ



3

## దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ

త్వరలో ఎన్నికలు జరుగున్న రాష్ట్రాల్లో నిర్వహణ కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్

2






## సుప్రీంకోర్టు తదుపరి సిజెఐగా జస్టిస్ సూర్యకాంత్

కేంద్రానికి సిఫార్సు చేసిన ప్రస్తుత సిజెఐ గవాయ్

2

## శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి సీతక్క



2

## పట్టాదారులపై పోలీసు ఉక్కుపాదం

- ఎస్సై బోజ్జ రవీందర్ తో పాటు సిఐ కూడా బెదిరిస్తున్నాడని పట్టదారులు ఏడుస్తున్నారు
- పేపర్లలో రాతలు మమ్మల్ని ఏం పీకలేవని బెదిరిస్తున్న ఎస్సై సిఐ
- భూకబ్జాదారునికి భూమి కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్న ఎస్సై సీఐ
- భూకబ్జాదారుల ముందే పట్టదారులను ఘోరంగా బెదిరిస్తున్నారు
- వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు తక్షణమే స్పందించాలి
- పోలీసుల వేధింపులకు తట్టుకోలేక చావు ఒకటే శరణ్యం అంటున్న భూహక్కుదారులు
- జిల్లా కలెక్టర్ నివేదికను కాలికింద తొక్కేస్తున్న ఎస్సై బొజ్జ రవీందర్
- ఆడవాళ్ళని కూడా చూడకుండా కేసులు కట్టి జైలుకు పంపిస్తామని బెదిరిస్తున్నారు
- పట్టాదారులందరిని పట్టించుకునే దేవుడే లేడు

4



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# హామీల అమల్లో ఆలస్యం

మొదటి పేజీ తరువాయి

తెచ్చి ప్రజలకు సహాయం చేద్దామనే ధ్యాస లేకుండా పోయిందన్నారు.మంత్రులందరు వ్యాపారాలకే మొగ్గు చూపుతున్నప్పుడు ప్రజాసేవ చేయాల్సింది ఎవరన్నారు.ఆంధ్ర కూటమి కుట్రలు తెలంగాణలో బలంగా పేరుకుపోతున్నాయని దానివల్ల ప్రజాసేవకు పెద్ద స్థాయిలో విఘాతం కలుగుతుందని మండిపడ్డారు.ఆంధ్ర ప్రాంతానికి చెందిన ప్రధాన నేతలందరూ హైదరాబాదులో మఖాం వేసినందున వారి ప్రభావం తెలంగాణలో కూడా కొనసాగుతుందని అలా చేయడం కోసం కేంద్రం సహాయాన్ని కూడా తీసుకోవడాన్ని తెలంగాణ ప్రజలు వ్యతిరేకిస్తున్నారు.సీఎం రేవంత్ రెడ్డి సామర్థ్యం తగ్గిపోవడానికి కూడా బలమైన కారణం అదేనన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ 1కు సంబంధించిన ఉద్యోగాలలో ఎక్కువ శాతం లోపాలు జరిగాయని అక్రమాలతో కూడిన అవినీతితో కూడిన ప్రక్రియను చేపట్టారని తెలంగాణ మేధావులు నేటికీ జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు.ప్రజాసేవ కోసం ప్రభుత్వం పనికట్టుకుని కాలయాపన చేస్తున్నట్లుగా తెలంగాణ పరిపాలన కొనసాగుతుందని దానివల్ల కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకతను కూడబెట్టుకుంటుందన్నారు.రైతులకు ఇచ్చిన హామీలను సగం సగం నెరవేరుస్తూ రైతులను పూర్తిగా నారాజు పరుస్తుందని విమర్శించారు.తెలంగాణలో అప్పులు పెరుగుతున్నాయి గానీ అభివృద్ధి సేవలు ఎక్కడా పెరగడం లేదన్నారు.హైదరాబాద్ ప్రాంతం చుట్టూ రిక్కీ నిర్వహిస్తున్నట్లుగా ప్రైవేట్ వ్యాపారాలు యదేచ్చగా కొనసాగుతున్నాయని వాటి ప్రభావం తెలంగాణ రాష్ట్రమంతా పడుతుందని గుర్తు చేశారు.ఇప్పటికైనా ప్రజాసేవను కాస్తయినా మెరుగుపరచండంటూ ప్రభుత్వానికి సూచించారు.ఏ రాష్ట్రంలోనైనా హామీల నెరవేర్పుపై మంత్రులదే బాధ్యత ఉండాల్సి ఉంటుండగా తెలంగాణలో మాత్రం అలాంటి పరిస్థితులు ఎక్కడా కనిపించడం లేదన్నారు.మంత్రుల మధ్య ఐక్యత లేక ప్రజాపాలన తగ్గిపోతుందని ఇకనైనా భేదాభిప్రాయాలు మాని ప్రజాసేవలో దూసుకుపోవాలని గుర్తుచేశారు.లక్షలాది మంది పేద ప్రజలు సంక్షేమ పథకాల మీద ఆధారపడి జీవిస్తున్నారని నిత్యవసరాల కోసం ఎదురుచూస్తున్న సామాన్య ప్రజలనైన ఆదుకునే ప్రయత్నం చేయాలని మెరుపు సేవలకు పరిమితమవుతుందని భావించిన ప్రజా ప్రభుత్వం ప్రజలతో మెప్పు పొందలేని స్థితికి చేరువవుతుందని ఎవరు ఊహించలేదన్నారు.హామీల నెరవేర్పు ఆలస్యమైతే ప్రభుత్వానికి తీవ్రమైన దెబ్బ పడుతుందని గమనించాలన్నారు.

# పట్టాదారులపై పోలీసు ఉక్కుపాదం

**ఎస్సై బొజ్జ రవీందర్ తో పాటు సిఐ కూడా బెదిరిస్తున్నాడని పట్టదారులు ఏడుస్తున్నారు**

**పేపర్లలో రాతలు మమ్మల్ని ఏం పీకలేవని బెదిరిస్తున్న ఎస్సై సిఐ**

**భూకబ్జాదారునికి భూమి కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్న ఎస్సై సీఐ**

**భూకబ్జాదారుల ముందే పట్టదారులను ఘోరంగా బెదిరిస్తున్నారు**

**వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు తక్షణమే స్పందించాలి**

**పోలీసుల వేధింపులకు తట్టుకోలేక చావు ఒకటే శరణ్యం అంటున్న భూహక్కుదారులు**

**జిల్లా కలెక్టర్ నివేదికను కాలికింద తొక్కేస్తున్న ఎస్సై బొజ్జ రవీందర్**


**ఆడవాళ్ళని కూడా చూడకుండా కేసులు కట్టి జైలుకు పంపిస్తామని బెదిరిస్తున్నారు**

**పట్టాదారులందరిని పట్టించుకునే దేవుడే లేడు**



**హనుమకొండ క్రైమ్ జై భీమ్ న్యూస్:-**

ఏదైనా ఒక భూమికి కావలసిన హక్కులు 100కు పైగా ఉన్నటువంటి భూహక్కుదారులను అంతర్జాతీయ తీవ్రవాదుల కన్నా దారుణంగా హింస పెడుతూ పాకిస్తాన్ కి వెళ్లిపొమ్మని బెదిరిస్తున్న భూకబ్జాదారుడు భక్తిని శ్రీనివాసరావు బత్తిని వేణుగోపాలరావులకు కేయూ బాలమిత్ర పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ రవికుమార్ ఎస్సై బొజ్జ రవీందర్ లు తీవ్రంగా సహకరిస్తూ పట్టాదారులను హరిగోశపెట్టుకోవడాన్ని భూపట్టదారులు తట్టుకోలేకపోతున్నారు.పోలీసు అధికారులే కావాలని భూకబ్జాదారులను సైట్ మీదికి పంపిస్తూ అక్రమంగా కొనసాగిస్తున్న పనులకు సహకరిస్తూ పట్టదారుల మీద దాడులు చేయిస్తూ తిరిగి కేసులు పెడుతూ జైలుకు పంపిస్తామని తీవ్రంగా వేధించడాన్ని భూహక్కుదారులైన పడ్డదారులు తట్టుకోలేక చావాలో బతకాలో బతికి చావలేక చచ్చి బతకలేక చిత్రవధన అనుభవిస్తున్నారు.రాష్ట్ర మొత్తంలో ఎక్కడ చూడలేని పోలీసుల్ని కేయూ ఎస్సై సిఐ రూపంలో చూస్తున్నందుకు పోలీసు వ్యవస్థ సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. గీ పేపర్ రాతలు మమ్ములను ఏం చేస్తాయి నేరుగా భూకబ్జాదారులకు సహకరిస్తాం మీ దిక్కున కాడ చెప్పుకో పొండి అంటూ పట్టాదారులను కాలికిందేసి తొక్కేసినట్లుగా బెదిరిస్తున్న పోలీస్ అధికారుల తీరు యావత్ వరంగల్ అర్బన్ కమిషనరేట్ పరిధిలోని పోలీసు వ్యవస్థను సామాన్య ప్రజల దృష్టిలో ఏమాత్రం విలువ లేకుండా చేస్తున్నడాన్ని పై అధికారులు కనీసం పట్టించుకోకుండా వదిలేస్తుండడంతో ఎస్సై సిఐలు ఇద్దరు భూకబ్జాదారుల ముందే పట్టాదారులను ఇష్టం వచ్చినట్టు బెదిరిస్తున్నారు.నిజానికి వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి స్థాయి అధికారి ముందు భూమి విచారణలో భూకబ్జాదారులది పట్టా భూమిని నిరూపిస్తే ఉరివేసుకోవడానికి కూడా సిద్ధమేనని పట్టాదారులు కేయూ ఎస్సై బొజ్జ రవీందర్ సిఐ రవికుమార్ కు సవాల్ విసురుతున్నారు.బత్తిని శ్రీనివాసరావు తెల్ల కాగితం మీద సంతకం పెడితే కేయూ పోలీసులే అప్లికేషన్ రాసుకొని పట్టాదారులను ఏ విధమైనటువంటి క్రిమినల్ కేసులలో ఇరికించాలో సెక్షన్లతో సహా వెతుక్కుంటూ కేసులు పెట్టి స్టేషన్ల చుట్టూ తిప్పుతూ విపరీతంగా బెదిరిస్తుండడాని ఏం పోలీస్ గిరి అనుకోవాలో కనీసం పట్టాదారులకు తెలుపలేకపోయినా పర్వాలేదు గానీ కనీసం సమాజానికైనా తెలియజేయాలని భూహక్కుదారులు డిమాండ్ చేస్తున్నారు.మీ ఇష్టం వచ్చినట్లు కేసులు పెట్టుకుంటూ పోతే మీ పైన కూడా ఇదే పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టే రోజు ఒకటి వస్తుందని మర్చిపోవద్దంటూ హెచ్చరిస్తున్నారు.నిజమైన ఆధారాలు ఎవరు పసిగట్టకుండా దొంగ పర్మిషన్ అడ్డం పెట్టుకొని భూములు కబ్జా చేయిస్తామంటే ప్రాణాలైనా తీసుకుంటాం కానీ భూమిని మాత్రం వదులుకునే ప్రసక్తే లేదంటూ కుటుంబంలోని మహిళలందరూ ఎస్సై సీఐని హెచ్చరిస్తున్నారు.అధికారం ఉంది కదా అని పోలీస్ స్టేషన్లో పిలిపించి పట్టాదారులను బెదిరించినంత మాత్రాన గొప్పోళ్ళం అయిపోతామని అనుకోకూడదు అంటూ కాఖీ యూనిఫామ్ పై ఏమాత్రం గౌరవం ఉన్నా విశ్వాసం ఉన్న నిజాయితీ ఉన్న నిబద్ధత ఉన్న భూకబ్జాదారులను వెంటబెట్టుకొని వచ్చి భూమిపైన విచారించే క్రమంలో పత్రిక సమావేశంలో మీరు కొనసాగించిన విచారణ కట్టిన కేసుల వివరాలు ఎంత నిజాయితీలో బయటపెట్టి చూపించండి అంటూ పట్టాదారులు డిమాండ్ చేస్తున్నారు.భూ కబ్జాదారులకు సహకరించాలంటే పోలీసులు ఇంత కష్టపడాలా అంటూ చిదరించుకుంటున్నారు.అయ్యా సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ ప్రజా ప్రతినిధులు వరంగల్ పోలీసులు మా గోడును ఏమాత్రం పట్టించుకోవడంలేదని కనీసానికి మీరైనా రాష్ట్ర డీజీపీకి ఆదేశాలిస్తూ భూకబ్జాదారులైన బత్తిని శ్రీనివాసరావు బత్తిని వేణుగోపాలరావు,ఇంకొక "బట్టి" రావుల చేతిలోకెళ్లి మా ప్రాణాలను కాపాడడమే కాకుండా మా నిజమైన భూమికి మాకు ఉన్న హక్కుల ఆధారంగా రక్షణ కల్పించాలని ప్రాధేయపడుతున్నారు.ఎస్సై సీఐ ఇలాగే వేధిస్తే ప్రాణం తీసుకోవడానికి కూడా వెనకాడబోమని హెచ్చరిస్తున్నారు.పోలీస్ ఉన్నతాధికారులు ఎస్సై సీఐ చేస్తున్న కేసుల పట్ల ఆధారాలను విచారణ వివరాలను ఎందుకు పసిగట్టలేకపోతున్నారో అర్థం కాక కన్నీరు మున్నీరవుతున్నారు.బత్తిని శ్రీనివాసరావు ఇంచుమించు అర్బన్ పరిధిలోని చాలా పోలీస్ స్టేషన్లో భూకబ్జాలకు పాల్పడినట్లుగా స్టేషన్ల ఆధారాలు వెల్లడిస్తుంటే కేయూపిఎస్ లో మాత్రం ఒక్కసారిగా నిజాయితీపరుడైపోయి కోట్ల రూపాయల భూమిని కబ్జా చేయడానికి పోలీసు అధికారులను చేతుల్లో పట్టుకొని భూపట్టదారులమైన భూహక్కుదారులమైన మమ్మల్ని చెడుగుడు ఆడుకుంటున్నాడని ఏ పోలీస్ అధికారికి చెప్పిన మా గోడు పట్టించుకోకపోవడం వల్ల చావు ఒకటే మార్గంగా భావించాల్సి వస్తుందని తీవ్రంగా బాధపడుతున్నారు.వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తక్షణమే స్పందించి మాకు రక్షణ కల్పించండి అంటూ చేతులు జోడించి వేడుకుంటున్నారు.వరంగల్ పోలీస్ కమిషనర్ కార్యాలయం నుండి కేయూ ఎస్సై సీఐలకు వచ్చిన మెమోలకు సమాధానం చెప్పాల్సిన అధికారులు పోలీస్ అధికారులచే మెమోలు ఇప్పిస్తారా అంటూ అగ్రహావేషులై క్రైమ్ నెంబర్ 578/2025 పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి ఎంత గొప్ప పోలీస్ అధికారులో వాళ్ల నిజాయితీని చాటుకున్నారు.ఇదే ఎస్సై బొజ్జ రవీందర్ సమక్షంలో సైట్ దగ్గర భూకబ్జాదారుడు బత్తిని శ్రీనివాసరావు పట్టాదారులపై బూతులు తిడుతూ దాడి చేసినప్పటికిని అట్టి భూకబ్జాదారిపై కేసు చేయాల్సిన ఎస్సై పట్టాదారులను స్టేషన్ పిలిపించి క్రిమినల్ కేసు నమోదు చేసి భూ కబ్జాదారునికి సహకరించిన తీరు పోలీస్ చరిత్రలో రికార్డు స్థాయిలో నిలిచిపోతుందని పట్టాదారులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.ఇకనైనా భూకబ్జాదారులకు సహకరించకుండా నిజాయితీని కనపరిచి పోలీస్ పరువును కాపాడండి అంటూ హెచ్చరించారు.



/CP-Camp/WRL/2025

Office of the Commissioner of Police, Warangal, Dt.04.07.2025

MEMO

It has come to notice that, basing on the complaint of Sri Bathini Venugopal Rao regarding a land dispute, a case vide Cr.No.27/2025 u/s 318 (4), 329 (3), 126 (2), 351 (2) r/w 3 (5) BNS was registered against Lingampalli Nethaji and others at KUC PS.

You have registered the case and investigated into. As the case pertains to a land dispute, you are supposed to investigate the case, duly following the SOP by addressing the letters to the concerned departments to obtain the ownership and boundary details.

But in contrary, it is learnt that, on 23.06.2025, you went to the site along with a private surveyor and tried to conduct the land survey, which clearly established that, you are favoring the complainant and showing vested interest.

In view of this, the accused in the said case viz., Syed Ibrahimul Haq and Lingampalli Netaji have filed a Writ Petition No.18950 of 2025 against the State Government, DGP, CP, DCP, SHO, SI and against the petitioner (Bathini Venu Gopal) duly enclosing the photographs of your visit at the site.

Yourself and the SHO KUC are made parties/respondents in the Writ Petition in the personal capacity. Your action has resulted in public criticism and damaged the reliability of the Police Department.

Hence, you are hereby instructed to explain as to why disciplinary action shall not be initiated against you for the above lapse. Your explanation should reach this office within (2) days from the date of receipt of this memo, failing which, it will be presumed that, you have no valid explanation to offer and disciplinary action will be taken on merits.


Please acknowledge the receipt of the memo.

Commissioner of Police, Warangal

To

Sri Bojja Ravinder, SI of KUC PS (through SHO KUC PS)

Copy to SHO KUC, ACP Hanamkonda and DCP Central Zone for information



C.No. 578 'Crime/ SI-KUC/2025.

GOVERNMENT OF TELANGANA STATE (POLICE DEPARTMENT)

PS KUC, Warangal Commissionerate. Dated: 23.10.2025

ANNEXURE-I

FORM OF NOTICE OF APPEARANCE (Notice U/Sec. 35-1 BNSS)

In exercise of the powers conferred under subsection (I) of section 35-1 of BNSS., I hereby inform you that during the investigation of FIR/Case No. 578/2025 U/Sec.329 (3), 324 (4), 351 (2) R/W 3(5) BNS, Dated. 19.10.2025, registered at Police Station, KUC, Warangal Commissionerate, Telangana State, it is revealed that there are reasonable grounds to question you to ascertain facts and circumstances from you, in relation to the present investigation. Hence you are directed to appear before along with evidences under signed on 27-10-2025 at PS KUC with proof of identity and residence in between 10 AM and 5 PM.

You are directed to comply with all and/or the following directions

a) You will not commit any offence in future.

b) You will not tamper with the evidences in the case in any manner whatsoever.

c) You will not make any threat, inducement, or promise to any person acquainted with the fact of the case so as to dissuade him from disclosing, such facts to the court or to the police officer.

d) You will appear before the Court as and when required/directed.

e) You will join the investigation of the case as and when required and will cooperate in the investigation.

f) You will disclose all the facts truthfully without concealing any part relevant for the purpose of investigation to reach to the right conclusion of the case as per law.

g) You will produce all relevant documents/material required for the purpose of investigation as per law.

h) You will not allow in any manner destruction of any evidence relevant for the purpose of investigation/trial of the case.

i) Any other conditions, which may be imposed by the investigating Officer/SHO as per the facts of the case.

Investigation Officer, Sub-Inspector of Police Police Station, KUC

To: (Accused-A1)

A-1: Lingamapalli Nethaji S/o Kishan Rao, Age: 45 yrs, Caste; Arey, R/o H.No 4-316/2/A , Yerragattugutta, Hasanparthi, Hanamkonda – 9966939369

# డిజిటల్ అరెస్ట్‌లపై అవగాహన కలిగించాలి

**అత్యంత భయంకరమైన ప్రమాదంగా గుర్తించాలి**

**ఐపిఎస్ ప్రొబెషనర్లతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

**న్యూఢిల్లీ,అక్టోబర్27(ఆర్ఎన్ఎ):**

ప్రజలను చైతన్యం చేయడంతోనే డిజిటల్ అరెస్ట్ ముప్పును ఛేదించవచ్చని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఇందుకు పోలీస్ శాఖ చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రపతి భవన్‌లో ప్రొబేషనరీ ఐపీఎస్‌లను ఉద్దేశించి ప్రసంగించిన ముర్ము ఈ వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో సైబర్ నేరగాళు ప్రజలను బెదిరింపులకు గురి చేస్తూ..భారీ మొత్తంలో డబ్బును కాజేస్తుండడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ అరెస్టును ప్రజలకు ఉన్న అత్యంత భయంకరమైన ప్రమాదాల్లో ఒకటిగా పేర్కొన్నారు. ఇటువంటి వాటిని ఎదుర్కోవాలంటే సైబర్ నేరాలపై ప్రజలకు పోలీసులు సరైన అవగాహన కల్పించాలన్నారు. పోలీసుల పట్ల ప్రజలకు భయం ఉండకూడదని, వారు తమకు రక్షణగా నిలుస్తారనే గౌరవం ఉండాలని పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లు వీడియో కాల్స్ చేసి..తాము పోలీసులమని బెదిరిస్తారని.. తాము చెప్పినట్లు చేయకపోతే డిజిటల్ అరెస్టు చేస్తామని భయపెడతారని ద్రౌపదీ ముర్ము అన్నారు. ఇటువంటి సమయాల్లో ప్రజలు చాకచక్యంగా వ్యవహరించి పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ డిజిటల్ అరెస్టు ప్రభావం పోలీసు వ్యవస్థపైనా అధికంగా ఉంటుందన్నారు. సైబర్ నేరగాళ్లు పోలీసుల మాదిరి ప్రజలను నమ్మించి మోసం చేయడంతో.. అసలైన పోలీసులు ఎవరనే విషయాన్ని కూడా వారు గ్రహించలేకపోతారన్నారు. దీనిని నివారించాలంటే సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, పోలీసులు నూతన సాంకేతికతపైనా పట్టు సాధించాలని సూచించారు.

# శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి సీతక్క



**ములుగు (జై భీమ్ న్యూస్)**

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.డిసెంబర్ చివరి నాటికి అన్ని పనులు పూర్తి అయ్యేలా అధికారులు నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర అటవీ,పర్యావరణ శాఖ మంత్రి సీతక్క సోమవారం ఆలయ ప్రాంగణాన్ని సందర్శించి అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆలయ విస్తరణ, రోడ్లు, లైటింగ్, నీటి సదుపాయాలు, భక్తుల సౌకర్యాల వంటి అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ "మేడారంలో ప్రతి రెండు సంవత్సరాలకోసారి జరిగే మహా జాతరకు దేశం నలుమూలల నుండి లక్షలాది భక్తులు విచ్చేస్తారు. అందుకే ఈ అభివృద్ధి పనులు మరో వెయ్యేళ్లకు నిలిచి పోయేలా బలంగా,నాణ్యతతో చేయాలి" అన్నారు. అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని,నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా కొనసాగించాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు, స్థానిక భక్తులు జరుగుతున్న అభివృద్ధి పనుల పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి సీతక్కకు ఆలయ నిర్వాహకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. సమీక్ష సమావేశంలో ములుగు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగా కళ్యాణి, డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ

**త్వరలో ఎన్నికలు జరుగున్న రాష్ట్రాల్లో నిర్వహణ**

**కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్**

**న్యూఢిల్లీ,అక్టోబర్27(ఆర్ఎన్ఎ):**

దేశవ్యాప్తంగా ఎన్నికల జాబితాలలో సవరణలను చేపట్టనున్నట్లు కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రకటించారు. తొలిదశ బీహార్‌లో విజయవంతంగా ముగిసిందని మలిదశ త్వరలో ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాల్లో నిర్వహిస్తామని అన్నారు. సోమవారంనాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ వివరాలను సీఈసీ వెల్లడించారు. రెండో విడతలో 9 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉంటాయని చెప్పారు. వీటిలో పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. వివిధ రాష్ట్రాల్లోని ఓటర్ల జాబితాను నవీకరించడం, ధృవీకరించడం, అనర్హులైన ఓటర్లను తొలగించడం, నిజమైన ఓటర్లను మాత్రమే జాబితాలో ఉంచడానికి ఎన్నికల కమిషన్ ఈ ప్రక్రియ చేపడుతోంది. ఎన్నికల జాబితా క్వాలిటీపై ప్రతి ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు లేవనెత్తుతున్నందున ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టడం అవసరమైందని సీఈసీ చెప్పారు. 1951 నుంచి 2004 వరకూ 8 సార్లు ఎస్ఐఆర్ నిర్వహించామని, చివరిసారిగా 21 ఏళ్ల క్రితం 2002-2004 మధ్య చేపట్టామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల బిహార్‌లో తొలి విడత ఎస్ఐఆర్ పూర్తి చేసినట్టు చెప్పారు. ఎస్ఐఆర్ ఫేజ్-2 షెడ్యూల్‌ను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 28 నుంచి నవంబర్ 3 వరకూ ప్రింటింగ్/ ట్రైనింగ్ ఉంటుంది. నవంబర్ 4 నుంచి డిసెంబర్ 4 వరకూ హౌస్ టు హౌస్ ఎన్యూమరేషన్ ఫేజ్ ఉంటుంది. హియరింగ్/వెరిఫికేషన్ ప్రక్రియ డిసెంబర్ 9 నుంచి 2026 జనవరి 31 వరకూ జరుగుతుంది. 2026 ఫిబ్రవరి 7న తుది ఎన్నికల జాబితా విడుదలవువుంది.రెండో విడత ఎస్ఐఆర్ జరుగనున్న రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ , తమిళనాడు, గోవా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, గుజరాత్, కేరళ, రాజస్థాన్ ఉన్నాయి. కేంద్ర పాలిత ప్రాంతాల్లో అండమాన్ నికోబార్ ఐలాండ్స్, లక్షద్వీప్, పుదుచ్చేరి ఉన్నాయి.

# సుప్రీంకోర్టు తదుపరి సిజెఐగా జస్టిస్ సూర్యకాంత్

**కేంద్రానికి సిఫార్సు చేసిన ప్రస్తుత సిజెఐ గవాయ్**

**న్యూఢిల్లీ,అక్టోబర్27(ఆర్ఎన్ఎ):**

సుప్రీంకోర్టు కొత్త ప్రధాన నాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియామకం కానున్నారు. ఆయన పేరును సీజేఐ భూషణ్ రామకృష్ణ గవాయ్ కేంద్రానికి సిఫారసు చేశారు. జస్టిస్ సూర్యకాంత్ పేరును ఒక లేఖలో కేంద్ర న్యాయశాఖ మంత్రికి ఆయన తెలియజేశారు. గవాయ్ వారసుడి ఎన్నిక ప్రక్రియను కేంద్ర ఇటీవల ప్రారంభించిన నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. నిబంధనల ప్రకారం సుప్రీంకోర్టు సీనియర్ జడ్జిని సీజేఐ పదవికి ఎంపిక చేస్తారు. ప్రస్తుతం అత్యున్నత న్యాయస్థానంలో జస్టిస్ కాంత్ సీనియర్ మోస్ట్ న్యాయమూర్తిగా ఉన్నారు. గవాయ్ నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో దేశ 53వ సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు చేపడతారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో ఉంటారు. హర్యానాలోని హిస్సార్‌లో 1962 ఫిబ్రవరి 10న జస్టిస్ సూర్యకాంత్ జన్మించారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. 370వ అధికరణ రద్దు, భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, అవినీతి, పర్యావరణం, లింగ సమానత్వం వంటి కీలక తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో ఆయన ఉన్నారు. ఎన్నికల జవాబుదారీతనంపై తన నిబద్ధతను చాటుకుంటూ బిహార్ ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది వివరాలను వెల్లడించాలని ఇటీవల ఎన్నికల కమిషన్‌ను ఆయన ఆదేశించారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్‌తో సహా బార్ అసోసియేషన్లలో మూడింట ఒక వంతు సీట్లు మహిళలకు రిజర్వ్ చేయాలని చారిత్రక ఆదేశాలు సైతం ఇచ్చారు. 2022లో ప్రధాని నరేంద్ర మోదీ పంజాబ్ పర్యటనలో భద్రతా లోపాలపై దర్యాప్తునకు ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించిన ధర్మాసనంలో ఆయన కూడా ఉన్నారు. రక్షణ బలగాలకు ఓఆర్ఓపీ స్కీమ్‌ను సైతం ఆయన ధ్రువీకరించారు. పెగాసస్ స్పైవేర్ కేసును విచారించిన ధర్మాసనంలోనూ జస్టిస్ సూర్యకాంత్ ఉన్నారు.

# సుప్రీమ్ అధికారానికి సూటబుల్ అధికారి





తెలంగాణ పోలీస్ శాఖలో పరిచయం అవసరం లేని పేరు సివి ఆనంద్ ఐపీఎస్

పోలీసు సేవలకు ఊతం ఇవ్వడంలో తనకు తానే సాటి

చిన్న రిమార్కు లేకుండా రాష్ట్ర పోలీసు వ్యవస్థను శాసించారు

పోలీస్ అంటేనే సివి ఆనంద్ అనే ఖ్యాతిని సంపాదించుకున్నారు

జై భీమ్ సంస్థను మనస్ఫూర్తిగా అభినందించిన హెూం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ



హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-

కొంతమంది పోలీస్ అధికారుల జీవిత విలువలు చరిత్రలో నిలిచిపోయే విధంగా జీవిస్తారని సులభంగా చెప్పుకునే పేరు ప్రఖ్యాతలు కలిగిన అధికారులలో తెలంగాణ రాష్ట్ర హెూం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సివి ఆనంద్ ఐపీఎస్ ఒకరని జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ కొనియాడారు. సోమవారం తెలంగాణ సచివాలయం హెూం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కార్యాలయంలో సీనియర్ ఐపీఎస్ అధికారి సివి ఆనంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి జై భీమ్ సంస్థల మహనీయుల చిత్రపటాన్ని అందజేసి గౌరవించారు. ఈ సందర్భంగా జై భీమ్ సంస్థల చైర్మన్ మాట్లాడుతూ సమాజ సేవలో ఇంతటి స్థాయి నిబద్ధత కలిగిన పోలీస్ ఉన్నతాధికారి ముందు ఇంత ఆనందంగా మాట్లాడగలుగుతున్నాను అంటే అది కేవలం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ లక్ష్యం తనను ఇంత గొప్పగా నిలబెట్టిందని అన్నారు. ఉన్నతమైన భావాలు కలిగిన మహనీయులైన సివి ఆనంద్ ఐపీఎస్ ను మనస్ఫూర్తిగా కలిసి అనేక విషయాలపై చర్చించడం అద్భుతమైన ఘట్టంగా భావిస్తున్నానన్నారు. యువత జీవితంలో ఒక అధికారిని చూసి ఎదగాలి అనిపిస్తే నా మట్టుకు టక్కుమని సివి ఆనంద్ ఐపీఎస్ పేరును ఉచ్చరిస్తానని గర్వంగా చెప్పారు. సమాజ సేవలో నిబద్ధతతో ఉన్న అధికారులకు బహుజన చైతన్యానికి ప్రత్యేకగా నిలిచిపోయే కలయికగా దీనిని భావిస్తానన్నారు. ఏది ఏమైనా రాష్ట్ర పోలీస్ శాఖలో గర్వంగా నిలిచిపోయే ఉన్నత భావాలు కలిగిన సివి ఆనంద్ ఐపీఎస్ లాంటి అధికారి తెలంగాణ హెూం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టి నిర్వహిస్తుండడం రాష్ట్ర ప్రజలు నోచుకున్న పుణ్యమని గుర్తుచేశారు. సమాజం పట్ల అంకితభావంతో పనిచేస్తున్న జై భీమ్ సంస్థను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు హెూం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ తెలియజేయ డంతో ఎంతో అభినందనలతో కూడిన గర్వాన్ని అనుభవించానన్నారు. ఇలాంటి ఉన్నతమైన అధికారులను ఆదర్శంగా తీసుకొని సమాజంలో ఎదగాలని యువతకు సూచించారు. మహనీయుల మార్గదర్శనం మనకు ప్రేరణ లాంటిదని సేవా భావంతో సమాజ అభివృద్ధి కోసం పనిచేసే అధికారులే మనకు నిజమైన ప్రజా నాయకులు అని అలాంటి వాళ్లను గౌరవించుకొని తీరాలని అప్పుడే సమాజ గొప్పతనం గర్వపడుతుందన్నారు.

# ఫిబ్రవరి 12న, బుద్ధ గయ మహాబోధి మహావిహార విముక్తి కోసం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీలో ఉద్యమం - భంతే వినాయచార్య





బీదర్ (కర్ణాటక), జై భీమ్ న్యూస్ :

24-10-2025న, భిక్షు సంఘం, భారతీయ బౌద్ధ మహాసభ మరియు బౌద్ధ అభ్యాసకుల సంఘం ద్వారా బుద్ధ గయ మహాబోధి మహావిహార విముక్తి కోసం ఉద్యమం సందర్భంగా బీదర్‌లో ధమ్మ జెండా ఊరేగింపు మరియు సంవత్సర ముగింపు వేడుకలు జరిగాయి. సమతా సైనిక్ దళ నాయకత్వంలో శివనగర్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు 500 మీటర్ల పొడవైన ధమ్మ జెండా ఊరేగింపు జరిగింది. సాయంత్రం 6 గంటలకు అంబేద్కర్ సర్కిల్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించిన ఉద్యమ నాయకుడు భంతే వినాయచార్య, భారీ వర్షం ఉన్నప్పటికీ, ధమ్మ జెండా ఊరేగింపును విజయవంతం చేసిన బీదర్ యొక్క ఆత్మగౌరవ సైనికులు మరియు ఆరాధకుల ధైర్యం ప్రశంసనీయం అని అన్నారు. 2026 ఫిబ్రవరి 12న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో బౌద్ధులు తమ శక్తిని ప్రదర్శించాల్సిన సమయం ఆసన్నమైంది. మన గొంతును కేంద్ర ప్రభుత్వానికి మరియు ప్రధాన మంత్రి మోడీకి తెలియజేయాలి. మనం ప్రధాన మంత్రికి మన గొంతును తెలియజేస్తే, ఆయన దానిని బుద్ధ గయలోని ఆక్రమణదారులకు తెలియజేస్తారు. అప్పుడు పండితులు బుద్ధ గయను బౌద్ధులకు వదిలి వెళ్ళిపోతారు. డాక్టర్ ఆర్. అంబేద్కర్ కలలుగన్నట్లుగా జ్ఞానోదయ భారతదేశాన్ని నిర్మించడానికి దేశంలోని బుద్ధుడు మరియు అంబేద్కర్ అనుచరులందరూ ఢిల్లీలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. విదేశాలలో బుద్ధుని స్తుతులు పాడే మరియు తాను బుద్ధుని దేశం నుండి వచ్చానని చెప్పే మోడీ, ఇంట్లో రామ రామ జపం చేస్తారు. అందుకే, మనం బుద్ధ బుద్ధ భీమ భీమ అని జపిస్తాము. మోడీ నిద్రను భంగం చేద్దాం. మోడీ పండితుల నిద్రను భంగం చేస్తాడు. మన బౌద్ధ గయాన్ని మనం పొందుతామని ఆయన మార్మికంగా చెప్పారు. గౌరవనీయులైన పూజ్యుడు భంతే, ధమ్మానంద మహాథెరో మరియు భిక్షు సంఘం హాజరయ్యారు. భంతే సంఘరఖిత మాట్లాడుతూ, 2026 ఫిబ్రవరి 12న ఢిల్లీకి వచ్చే వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, తమ హృదయపూర్వకంగా, ధనంతో ఉద్యమానికి సహకరించాలని కోరారు. ప్రధాన వక్తగా పాల్గొన్న మైసూర్ బౌద్ధ రచయిత, ఆలోచనాపరుడు మరియు గాయకుడు హనసోగే సోమశేఖర్ మాట్లాడుతూ, బౌద్ధమతానికి ఆశ్రయం ఇచ్చిన చక్రవర్తి అశోకుడు నిర్మించిన 84 వేల బౌద్ధ స్థూపాలను బౌద్ధులకు అప్పగించాలని, అప్పుడు జ్ఞానోదయ భారతదేశాన్ని నిర్మించవచ్చని ఆయన అన్నారు మరియు తాను స్వరపరిచిన పాటలను పాడటం ద్వారా బౌద్ధమత చరిత్రను పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు రాజప్ప గున్నల్లికర్, భాల్కీ తాలూకా అధ్యక్షుడు విజయకుమార్ గైక్వాడ్, ఆర్పీఐ (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ గోర్నాల్కర్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కపిల్ గొడబోలే, సీనియర్ సాహితీవేత్త కాశీనాథ్ చెల్వ, దశరథ గురు, విఠలదాస్ ప్యాగే, అనిల్‌కుమార్ బెల్దార, శంకర్రావు దొడ్డి, శంకరరావు దొడ్డి, వి. జోజనాకర్, శ్రీపతిరావు డైన్, శివకుమార్ నీలేకట్టి, రాజు శేరికర్, తిప్పన్న శివపురే, చక్రధర్ హెూసల్లె, జితేంద్ర కాంబ్లే, శివకర్ కుంచె, వినోద్ రత్నాకర్, కాశీ బగ్దల్, సూర్యకాంత బావిదొడ్డి, ప్రకాష్ గొడబోలె, జనార్దన్ జహీరాబాద, ప్రశాంత్ దొడ్డి, ప్రసన్ దొన్ కాలేకర్, ప్రసన్ దొన్ కాలేకర్, ప్రసన్ మోహన్ కాలేకర్ పటేల్, నర్సింహ సమ్రాత, అంబదాస గైక్వాడ్, సూర్యకాంత సింగే, నర్సప్ప మేటి, అశోక ఆలూరాకర్, ప్రకాష్ రావణ, అమర్ అల్లాపుర, వినిత్ గిరి, శోభావతి జంజిరె చంద్రకళ బడిగేర్, మంజుల భావిదొడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోరబండ బూత్ స్థాయి కార్యకర్తలతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే నాయిని

అభ్యర్థి గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు.





జై భీమ్ న్యూస్, (జూబ్లీహిల్స్)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో బోరబండ డివిజన్ పరిధిలో ఈ రోజు బూత్ స్థాయి కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఉప ఎన్నికల ఇంచార్జ్,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , ఎంపీ మల్లు రవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పార్టీ బూత్ కమిటీ సభ్యులతో కూలంకషంగా చర్చించారు. బూత్ స్థాయిలో ప్రతి ఒక్కరు తమ ప్రాంతంలో ఓటరు జాబితాలు సక్రమంగా ఉన్నాయా లేదా అనేది పరిశీలించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. కొత్తగా ఓటరు నమోదు అవసరమున్న వారికి సహాయం చేయాలని, ప్రతి ఓటరిని కాంగ్రెస్ పట్ల ఆకర్షించేలా పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు మనందరి లక్ష్యం కావాలి. ప్రతి బూత్ స్థాయిలో సమన్వయంతో, క్రమశిక్షణతో, ప్రజల మద్దతు సాధించే విధంగా కృషి చేయాలి. ఇంటింటికీ వెళ్లి పార్టీ అభ్యర్థి విజయాన్ని ఖాయం చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ నాయకులు బోడ డిన్న,సందీప్ రెడ్డి,బోడ జగ్జీవన్ ,సమీర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

రైతు కష్టానికి విలువ ఇవ్వడం మా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం



జై భీమ్ న్యూస్ (వరంగల్)

రైతు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం,దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమం కోరే ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, నందనం రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో రాంనగర్ రైతు వేదిక దగ్గర ఏర్పాటు చేసిన వరి ధాన్యం , మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రవీందర్ రావు ప్రారంభించారు.

### జిల్లాలో వరి ధాన్యం, మొక్కజొన్న, పత్తి కొనుగోళ్లు ప్రారంభం

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

హనుమకొండ జిల్లాలో వరి ధాన్యం, మొక్కజొన్న, పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. వరి ధాన్యం, మొక్కజొన్న, పత్తి పంటల ఉత్పత్తులు కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 161 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు గాను ప్రస్తుతం 51 కొనుగోలు నడుస్తున్నాయని అన్నారు. మిగతా 110 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఐకెపి, పిఎసిఎస్ ల ద్వారా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైందని పేర్కొన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సరిపోను గన్నీ సంచులు, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తేమశాతం కొలిచే మీటర్లు, ఎలక్ట్రానిక్ కాంటాలు, ఇతర సదుపాయాలను కల్పించినట్లు చెప్పారు. వరి దాన్యంలో తేమ 17 శాతం కంటే తక్కువగా ఉండాలన్నారు. ఏ గ్రేడ్ వరి ధాన్యానికి కనీస మద్దతు ధర క్వింటాకు రూ. 2389, కామన్ గ్రేడ్ కు రూ. 2369 ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సన్న రకం వరి దాన్యానికి ప్రభుత్వం రూ. 500 అదనంగా చెల్లిస్తుందన్నారు. వరి ధాన్యం కొనుగోలు ప్రారంభమైన నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు సంబంధిత అంశాలపై కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన అంశాలపై కంట్రోల్ రూమ్ నంబర్ 7330751364 ను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలో మొక్కజొన్న కొనుగోలుకు ఐనవోలు, ఎల్కతుర్తి లో కేంద్రాలను ఏర్పాటు చేసామని, వేలేరు, కమలాపూర్ లోని వ్యవసాయ మార్కెట్, ధర్మసాగర్, వంగ పహాడ్ లలో త్వరలో ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. మొక్కజొన్న లో 14% తేమ ఉన్న వాటికి క్వింటాకు రూ. 2400 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు. పత్తి కొనుగోలుకు జిల్లాలో 2025-26 సంవత్సరానికి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రతిపాదన మేరకు పరకాల లోని జిఎం రెడ్డి కాటన్ ఇండస్ట్రీస్, ధనలక్ష్మి కాటన్ మిల్, ఆత్మకూరులోని శ్రీ హనుమాన్ కాటన్ ఇండస్ట్రీస్, వరంగల్ లోని శ్రీకృష్ణ కాటెక్స్ జిన్నింగ్ మిల్లు ద్వారా పత్తిని కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. పత్తిలో 8 శాతం ఉన్నట్లయితే రూ. 8110, 9 శాతం తేమ ఉంటే రూ. 8029, 10 శాతం తేమ ఉంటే రూ. 7948, 11 శాతం తేమ ఉన్నట్లయితే రూ. 7867, 12 శాతం తేమ ఉన్న పత్తికి రూ. 7786 చెల్లిస్తారని తెలిపారు. జిల్లాలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం, మొక్కజొన్న, పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, నాణ్యమైన పంట ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ రైతులకు సూచించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్‌కే ప్రజల మద్దతు





**బీజేపీని గెలిపించేందుకు తహతహలాడుతున్న బీఆర్ఎస్.. గత ఎంపీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు పనిచేసిన బీఆర్ఎస్ పార్టీ.. ఓటమి తప్పదని తెలిసే.. కాంగ్రెస్ పార్టీ పై ఇరు పార్టీల తప్పుడు ప్రచారం... ఈ రెండు పార్టీల పట్ల జూబ్లీహిల్స్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి కోరిన మంత్రి సీతక్క, ఎమ్మెల్యే నాగరాజు ... జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడా లోని కృష్ణ కాంత్ పార్కులో మార్నింగ్ వాక్ చేస్తూ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన మంత్రి సీతక్క, ఎమ్మెల్యే నాగరాజు ...**

**జై భీమ్ న్యూస్ (జూబ్లీహిల్స్) :**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా నేడు యూసుఫ్ గూడా మధురానగర్ లోని కృష్ణకాంత్ పార్క్ లో మార్నింగ్ వాకర్స్ తో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామాభివృద్ధి శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు ధనసరి సీతక్క , అభ్యర్థి నవీన్ యాదవ్ తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ తో కలిసి విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నిక ఇంచార్జ్, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజులి. తొలుత పార్క్ విచ్చేసిన మంత్రి సీతక్క ఎమ్మెల్యే నాగరాజు ను శాలువాతో సత్కరించి స్వాగతం పలికిన చిన్న శ్రీశైలం యాదవ్, మార్నింగ్ వాకర్స్ సభ్యుల బృందం.. అనంతరం వారితో కలిసి మార్నింగ్ వాక్ మరియు వర్కౌట్ చేస్తూ మన బస్తివాడైతే మనం అభివృద్ధి చేసుకోవచ్చు అనే దిశగా విద్యావంతులు అందరూ ఆలోచన చేయాలి అన్నారు. పదేండ్ల లో మనం మోసపోయింది చాలు సమర్థవంతుడిని ఎన్నుకుంటేనే జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి అవుతుందని మర్చిపోవద్దని మార్నింగ్ వాకర్స్ కి గుర్తుకు చేశారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుంచి అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ ముందుకు వెళుతున్న దండంలో ప్రజలందరూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ అభ్యర్థి నవీన్ యాదవ్ చేతి గుర్తుకే ఓటు వేసి జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడిచే విధంగా కృషి చేయాలని ప్రచార కార్యక్రమం నిర్వహించారు...జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ కే ప్రజల మద్దతు బీజేపీని గెలిపించేందుకు తహతహలాడుతున్న బీఆర్ఎస్ గత ఎంపీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు పనిచేసిన బీఆర్ఎస్ ఓటమి తప్పదని తెలిసే.. కాంగ్రెస్ పై ఇరు పార్టీల తప్పుడు ప్రచారం. ఈ రెండు పార్టీల పట్ల జూబ్లీహిల్స్ ప్రజలు అప్రమత్తంగా ఉంటూ నవంబర్ 11వ తేదీన జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలను కోరిన చేసిన ఎమ్మెల్యే నాగరాజు ,ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మార్నింగ్ వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్ ప్రభుత్వ బిక్ష కాదు విద్యార్థుల హక్కు - ఎ.బి.వి.పి



**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్) :**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కాకతీయ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని ఎబివిపి విదార్థులతో భారీ నిరసనతో కేయూ క్రాస్ లో మానవ హారాన్ని నిర్వహించి నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్రకార్యదర్శి మాచర్ల రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న గత 3 సంవత్సరాలుగా విద్యార్థులకు చెల్లించవలసిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 8500 కోట్ల విడుదల చేయక విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోందని సకాలంలో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవటం వలన ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు కళాశాలలను మూసుకునే దుస్థితి దాపురించిందని, ప్రైవేటు విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వం విద్యాసంస్థలు కూడా విద్యార్థులకు సర్టిఫికెట్స్ జారీ చేయటం లేదని ఫలితంగా విద్యార్థులు ఉన్నత విద్య కొనసాగించటంలేదని , స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వ బిక్ష కాదని విద్యార్థుల హక్కు అని వెంటనే ప్రభుత్వం పెండింగ్లో ఉన్న 8500 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని లేని పక్షంలో ఎబివిపి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వనికి వ్యతిరేకంగా విద్యార్థుల పక్షాన భారీ స్థాయి ఉద్యమాలు చేస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు ఉబ్బటి హరికృష్ణ, పూర్వ రాష్ట్ర కార్యదర్శి అంబాల కిరణ్, యూనివర్సిటీ ఇంచార్జ్ నిమ్మల రాజేష్, సెక్రటరీ జ్ఞానేశ్వర్, పనింద్ర, శివ, అభి, మెరుగు సాయికుమార్, తదితరులు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి శిక్షణల కోసం దరఖాస్తులు ఆహ్వానం

**జిల్లా మైనారిటీస్ వెల్ఫేర్ అధికారి కె. బి. గౌస్**

**హన్మకొండ జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ట్రైనింగ్, ఎంప్లాయ్‌మెంట్ అండ్ ప్లేస్‌మెంట్ ప్రోగ్రామ్ కింద స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి శిక్షణలను (షార్ట్ టర్మ్ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్స్) నిర్వహించనున్నారు. ఈ శిక్షణల ద్వారా మైనారిటీ విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ప్రొఫెషనల్, ఐటీ, ఇతర రంగాలలో ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఉందని జిల్లా మైనారిటీస్ వెల్ఫేర్ అధికారి కె. బి. గౌస్ తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాల నిర్వహణకు నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్.ఎస్.డీ.సీ) గుర్తింపు పొందిన ట్రైనింగ్ సంస్థల నుండి ప్రతిపాదనలు (ప్రపోసల్స్) కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. దరఖాస్తులు సమర్పించే సంస్థలు గత అనుభవం, శిక్షణా ఫలితాలు, ప్లేస్‌మెంట్ వివరాలు వంటి అంశాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఎంపికైన సంస్థలు మైనారిటీలకు అనుకూలమైన వృత్తి శిక్షణలను నిర్వహించాల్సి ఉంటుంది. ఇంకా ఈ ప్రతిపాదనలు జిల్లా మైనారిటీస్ వెల్ఫేర్ ఆఫీసర్, హన్మకొండ కార్యాలయానికి నవంబర్ 6, 2025 లోపు సమర్పించాలని సూచించారు.

# ప్రజావాణి వినతులను త్వరగా పరిష్కరించాలంటూ కలెక్టర్ ఆదేశాలు





**హన్మకొండ, అక్టోబర్ 27 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఐఏఎస్ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వినతులను స్వయంగా స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ప్రజలతో నేరుగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై ప్రజలు తమ ఫిర్యాదులు, వినతులు, అభ్యర్థనలు సమర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ముఖ్య వేదిక. ప్రజలు వ్యక్తిగతంగా కలెక్టరేట్‌కు వచ్చి సమర్పించే వినతులను నిర్లక్ష్యం చేయరాదు. ప్రతి శాఖ అధికారి బాధ్యతగా వ్యవహరించి, సమయపాలనతో సమస్యలను పరిష్కరించాలి," అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మొత్తం 112 వినతులు అందాయని కలెక్టర్ తెలిపారు. వాటిలో భూమి వివాదాలు, రేషన్ కార్డులు, హౌసింగ్, పెన్షన్‌లు, ఆరోగ్య, విద్య, మున్సిపల్ సమస్యలకు సంబంధించిన అంశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి వినతిపై సంబంధిత శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకుని నివేదికలు సమర్పించాలనీ, సమస్యల పరిష్కారానికి గడువు విధించాలనీ ఆమె ఆదేశించారు. ప్రజావాణి ఫిర్యాదులపై పరిష్కారం లేకుండా ఫైళ్లను పెండింగ్‌లో ఉంచిన అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో వై.వి. గణేష్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, జిల్లా అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు. ప్రజల సమస్యలను వినిపించి వెంటనే స్పందించిన కలెక్టర్ ధోరణిపై హాజరైన ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలకు చేరువగా ఉన్న ప్రజావాణి కార్యక్రమం మరింత ప్రభావవంతంగా మారిందని వారు అభిప్రాయపడ్డారు.

# పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**ఇందిరమ్మ ఇల్లు కు భూమి పూజ**





**(వికారాబాద్), జిల్లా జై భీమ్ న్యూస్**

వికారాబాద్ జిల్లా దోమ మండలంలోని రాకొండ గ్రామంలో ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు భూమి పూజను నిర్వహించారు, ఇల్లు లబ్ధిదారుడు చాపల అఖిల/బద్రి లబ్ధిదారుడు మేము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతో రుణపడి ఉన్నామని చెప్పారు, కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని చెప్పారు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు త్వరగా ఇల్లు నిర్మించుకోవాలని, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవికుమార్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు చాపల వెంకటయ్య, మాజీ సర్పంచ్ చాపల లక్ష్మయ్య మాజీ ఉపసర్పంచ్ కొత్త జంగయ్య కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మజ్జిగ వెంకటయ్య చాపల శ్రీనివాస్ వడ్ల సురేందర్ కొత్త అంజయ్య ఫీల్డ్ అసిస్టెంట్ తలారి. వెంకటయ్య, మజ్జిగ రాములు,కావలి లక్ష్మయ్య, మజ్జిగ మహేష్,చాపల ఆంజిలయ్య, మజ్జిగ నర్సింలు, పిల్లి వెంకటయ్య,బండి వెంకటయ్య, కావలి ఆంజనేయులు, చాపల ఆనంద్ కుమార్, ఆర్.నారాయణ రెడ్డి,పిల్లి.రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల బాత్రూంలో రహస్య కెమెరాలు.. కరీంనగర్‌లో కలకలం

**అటెండర్ యాకూబ్ దురాచారం-విద్యార్థినుల భద్రతపై ఆందోళన**

**కరీంనగర్ జిల్లా అక్టోబర్ 27 (జై భీమ్ న్యూస్)**

కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో చోటుచేసుకున్న ఘోర ఘటన కలకలం రేపుతోంది. పాఠశాల బాలికల బాత్రూంలో రహస్య కెమెరా అమర్చిన విషయం వెలుగులోకి వచ్చింది. సమాచారం ప్రకారం, ఆ పాఠశాలలో అటెండర్‌గా పనిచేస్తున్న యాకూబ్ అనే వ్యక్తి గుట్టుగా కెమెరాను అమర్చినట్లు పోలీసులు గుర్తించారు. బాలికలు అనుమానాస్పద కదలికలను గమనించి, బాత్రూం పరిశీలించగా కెమెరా కనిపించింది. వెంటనే వారు ఉపాధ్యాయులకు, ఆపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కెమెరాను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు యాకూబ్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. అతడి కోసం గాలింపు చర్యలు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే ఇలాంటి ఘటన జరగడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ఈ ఘటనపై విచారణ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు, విద్యార్థినుల భద్రతను బలోపేతం చేయాలని సూచించినట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# హ్యూమన్ రైట్స్ అండ్ ఆంటీ కరప్షన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అనిల్ కాందారి నియామకం

**(హైద్రాబాద్) జై భీమ్ న్యూస్**



మానవ హక్కుల పరిరక్షణ, అవినీతి నిర్మూలన దిశగా విశేష కృషి చేస్తున్న బిజీ హ్యూమన్ రైట్స్ అండ్ ఆంటీ కరప్షన్ సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అనిల్ కాందారి నియమితులయ్యారు. ఈ నియామకాన్ని సంస్థ ఫౌండర్ అండ్ నేషనల్ ప్రెసిడెంట్ బయ్యపునేని వెంకటేశ్వర్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన సమాజ సేవా రంగంలో అనిల్ కాందారి కృషి ప్రశంసనీయం. పేదల హక్కుల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం, అవినీతి నిరోధం వంటి అంశాల్లో ఆయన చూపిన చొరవ ఆదర్శనీయం. ప్రభుత్వ విధానాల్లో పారదర్శకత, ప్రజలకు న్యాయం, మానవ హక్కుల పరిరక్షణ కోసం ఆయన రాష్ట్రవ్యాప్తంగా సమర్థంగా నాయకత్వం వహిస్తారని మా విశ్వాసం అని తెలిపారు. అదేవిధంగా, అనిల్ కాందారి నియామకంతో సంస్థ కార్యకలాపాలు రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు విస్తరించనున్నట్లు ఆయన చెప్పారు. అవినీతి వ్యతిరేక పోరాటానికి యువతను, సామాజిక సేవకులను కలుపుకుంటూ కొత్త ఆలోచనలతో సంస్థ ముందుకు సాగనుందని వివరించారు.ఈ సందర్భంగా అనిల్ కాందారి మాట్లాడుతూ౹ మానవ హక్కుల పరిరక్షణ కేవలం ఒక ఉద్యమం కాదు, ప్రతి పౌరుడి బాధ్యత. ప్రజలతో నేరుగా కలసి వారి సమస్యలు వినిపించి, న్యాయం సాధించే దిశగా కృషి చేస్తాను. అవినీతి నిర్మూలన, బాధితులకు న్యాయం చేకూర్చే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు చేపడతాను అని తెలిపారు. అనిల్ కాందారి సమాజంలోని నిరుపేదలు, కార్మికులు, మహిళలు, పిల్లలు, వృద్ధుల హక్కుల రక్షణలో సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.ఈ నియామకంలో భాగంగా, వరంగల్ జిల్లా నుండి తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా అనిల్ కాందారిని నియమించినట్లు సంస్థ జాతీయ అధ్యక్షులు భయపునేని వెంకటేశ్వర్లు, జాతీయ వైస్ చైర్మన్ రావులపల్లి తిరుపతయ్య, జాతీయ ప్రధాన కార్యదర్శి పొదిలి పవన్‌కుమార్ సంయుక్తంగా ప్రకటించారు.అనిల్ కాందారి నియామకంపై కుటుంబ సభ్యులు, స్నేహితులు, సామాజిక సేవకులు , సంస్థ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఏవైనా మానవ హక్కుల సమస్యలు, అవినీతి సంబంధిత ఫిర్యాదులు ఉంటే సంస్థ హెల్ప్‌లైన్ నంబర్ ద్వారా సంప్రదించవచ్చని బిజీ హ్యూమన్ రైట్స్ అండ్ ఆంటీ కరప్షన్ సంస్థ రాష్ట్ర విభాగం తెలిపింది. సంస్థ తరపున మానవ హక్కులు, అవినీతి నిరోధక సంస్థ టీమ్ తరపున అనిల్ కాందారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# రమేశ్ కుటుంబాన్ని వెన్నాడుతున్న దురదృష్టం

**అంత్యక్రియకుల వెళుతుండగా కారుకు ప్రమాదం**

నెల్లూరు : బస్సు ప్రమాదంలో దుర్మరణం చెందిన రమేశ్ కుటుంబాన్ని ప్రమాదాలు వెన్నాడుతున్నాయి. కర్నూలు బస్సు ప్రమాద ఘటనలో మృతి చెందిన వారి అంత్యక్రియల్లో పాల్గొని వెళ్తుండగా రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా.. ఒకరు స్వల్పంగా గాయపడ్డారు. కర్నూలు బస్సు ప్రమాదంలో రమేశ్ కుటుంబం మరణించిన సంగతి తెలిసిందే. వీరి అంత్యక్రియల్లో పాల్గొన్న బంధువులు.. వింజమూరు మండలం గోళ్లవారి పల్లి నుంచి విజయవాడ వెళ్తున్నారు. జలదంకిలో వీరి కారు టైర్ పంక్చర్ కావడంతో ఒక్కసారిగా అదుపుతప్పి కల్వర్టును ఢీకొట్టింది. స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించారు.

## కోతుల కుక్కల బెడద నుండి చిన్నపిల్లల ప్రాణాలు కాపాడాలి సిపిఎం డిమాండ్



**జై భీమ్ న్యూస్ (హన్మకొండ) :**

ఈరోజు భారత కమ్యూనిస్టు పార్టీ మార్కిస్టు సిపిఎం హనుమకొండ 30, 31, డివిజన్ ముఖ్య కార్యకర్తల తో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్ హాజరు అయి మాట్లాడుతూరాష్ట్రవ్యాప్తంగా, జిల్లావ్యాప్తంగా, గ్రేటర్ వరంగల్ ,హైదరాబాద్ వరంగల్ నగరాలలో కూడా కోతులు, కుక్కలు, జన అరణ్యంలోకి ప్రవేశించి ఏదైనా తినుబండారాలు చేతిలో ఉన్న తమ యొక్క ఆకలి తీర్చుకోవడంతోపాటు మనిషిని చూస్తే తను నన్ను ఏమంటాడో అని యొక్క మొఖం మరియు చిన్నపిల్లల మనస్తత్వాలను తెలుసుకోలేని జంతువులు వారిపై దాడి చేస్తున్న సంఘటనలు సోషల్ మీడియాలో ఎంతోమంది సిసి ఫుటేజ్ వీడియోలు పంపుతూ అనేక సందర్భాలలో చనిపోయిన సంఘటనలు కూడా ప్రచురణ చేస్తున్న విషయాలు అందరికీ తెలిసినవే కానీ ఈ యొక్క సమస్యను అరికట్టే దాంట్లో కార్పొరేషన్ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎక్కువగా చొరవ చూపెట్టలేకపోవడం వలన వాటి నుండి ప్రజలను రక్షించే దాంట్లో విఫలమవుతున్నారు దాడులు ఎక్కువగా కొనసాగుతున్నాయి నిన్నటికి నిన్న రెండు రోజుల క్రితం 31వ డివిజన్ న్యూశాయంపేట గ్రామంలో కృతిక అనే బాలికపై కుక్క దాడి ఆంధ్రజ్యోతి పేపర్ లో రావడం కూడా అందరూ చూసుంటారు వెంటనే ఈ యొక్క వన్యప్రాణుల దాడి నుండి రక్షించే విధంగా చర్యలు చేపట్టాలి అని చెప్పేసి అని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తా ఉన్నాం అని ఆయన అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం నాయకులు దూడపాక రాజేందర్, ఇస్లావత్ రవీందర్, ఆలకుంట మల్లయ్య, అయిత మారుతి, ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇంగ్లీష్ డిపార్ట్మెంటల్ కాన్ఫరెన్స్

**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్) :**

కాకతీయ విశ్వవిద్యాలయ ఆంగ్ల విభాగ ఆధ్వర్యం లో అక్టోబర్ 28 (మంగళవారం) ఉదయం 11.30 నిమిషాలకు, విశ్వవిద్యాలయ ఆంగ్ల విభాగ సెమినార్ హాల్ లో ఒక రోజు డిపార్టుమెంటల్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తునట్టు, విభాగ అధిపతి, డిపార్టుమెంటల్ కాన్ఫరెన్స్ అధ్యక్షులు డాక్టర్ ఆర్. మేఘనా రావు ఒక ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, గౌరవ అతిధులు గా రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, క్యాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్, ఆర్ట్స్ విభాగాల డీన్ ఆచార్య బి. సురేష్ లాల్, పాలక మండలి సభ్యులు ఆచార్య ఎం.నవీన్, డాక్టర్ బి. సుకుమారి, విభాగ సహా ఆచార్యులు డాక్టర్ బి. దీపా జ్యోతి హాజరు అవుతారు అని, ఈ కార్యక్రమానికి కన్వీనర్ గా పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు పి. నిర్మల తో పాటు కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని కళాశాలలలోని ఆంగ్ల విభాగ ఇంచార్జ్ అధ్యాపకులు పాల్గొంటారని డాక్టర్ ఆర్. మేఘనా రావు ఒక ప్రకటనలో తెలిపారు.

## లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ముగ్గురికి జరిమానా


**డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 70 మందికి శిక్షలు**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ముగ్గురిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కె. లక్ష్మీనారాయణ విచారణ జరిపి ముగ్గురు వాహనదారులకు మొత్తం రూ. 3,000/- జరిమానా విధించారు. అదే విధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన 70 మందికి రూ. 58,800/- జరిమానా విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె. సుజాత తెలిపారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని, ప్రజలు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ఆమె సూచించారు.

## ఏ4 మద్యం దుకాణాల లైసెన్స్ దారుల, ఎంపిక డ్రా ప్రక్రియ ద్వారా నిర్వహణ

**జై భీమ్ న్యూస్ (వరంగల్)**





వరంగల్ నాని గార్డెన్స్‌లో సోమవారం4మద్యం దుకాణాల లైసెన్స్ దారుల ఎంపిక (2025%-%2027) కార్యక్రమం డ్రా పద్ధతి ద్వారా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డ్రా ప్రక్రియను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్, ఇతర సంబంధిత అధికారులు, అభ్యర్థులు పాల్గొన్నారు.డ్రా కార్యక్రమం పూర్తిగా పారదర్శకతతో నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడినట్లు అధికారులు తెలిపారు. మొత్తం దరఖాస్తులు 1958 రాగా ఎంపికైన 57 లైసెన్స్ దారులకు తగిన సూచనలు చేయడం జరిగింది.జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాలు, ఎక్సైజ్ శాఖ నిబంధనల ప్రకారం డ్రా పద్ధతి నిర్వహించబడిందని. అన్నారు. పూర్తిగా పారదర్శకంగా లైసెన్స్ దారుల ఎంపిక జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ ప్రొహిబిషన్ అధికారి అరుణ్ కుమార్, సహాయ ఎక్సైజ్ ప్రొహిబిషన్ అధికారి మురళీధర్, సిఐ రమేష్ చంద్ర, లైసెన్స్ దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలులో రైతులకు అనుకూలంగా ఉండే పద్ధతులనే పాటించాలి

**కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి**

**రైతులు సిసిఐ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**8వేల 110 రూపాయల మద్దతు ధరతో సిసిఐ పత్తి కొనుగోలు చేస్తుంది**

**రైతులు సిసిఐ కొనుగోలు కేంద్రాలకే పత్తి తీసుకురావాలి**

**ధాన్యం, మక్కలు, పత్తి అన్ని పంటలను మద్దతు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది**

**రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది**



**జై భీమ్ న్యూస్ (స్టేషన్ ఘన్పూర్) :**

రైతులు నష్టపోకుండా వారు పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పంటలను కొనుగోలు చేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో చిల్పూర్ మండలం రాజవరం గ్రామంలోని సిరి కాటన్ ఇండస్ట్రీస్ లో ఏర్పాటు చేసిన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పత్తి కొనుగోలు లో రైతులకు అనుకూలంగా ఉండే పద్ధతులనే పాటించాలని సిసిఐ అధికారులకు సూచించారు. అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉండాలని తెలిపారు. రైతులు ముందుగా కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకొని పత్తిని కొనుగోలు కేంద్రానికి తీసుకు రావాలని అన్నారు. 8శాతం తేమ ఉండే విధంగా పత్తిని అరబెట్టుకొని తీసుకురావాలని అప్పుడే కనీస మద్దతు ధర 8,110 రూపాయలు అందుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగు నీరు, విద్యుత్ లైట్లు, పంట తడవకుండా సరిపడా టార్పాలిన్ లను అందుబాటులో ఉండే విధంగా మిల్లు యజమానులు, సిసిఐ అధికారులకు సూచించారు. రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే వ్యాపారుల వద్ద రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పంటలను కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. రైతులు పండించిన వరి ధాన్యం, మక్కలు పత్తి పంటలను స్వయంగా ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ రైతులకు మద్దతు ధర అందిస్తుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్దనే పంటను విక్రయించాలని సూచించారు. రైతులకు అండగా నిలుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డీవో, సిసిఐ అధికారులు, తహసీల్దార్, ఎంపిడివో, ఇతర అధికారులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పత్తి రైతులను ఆదుకుంటుంది





**రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ**

**ఏనుమాముల మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి**

**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

ప్రభుత్వం పత్తి రైతులను ఆదుకుంటుందని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ తెలిపారు. వరంగల్ లోని ఏనుమాముల మార్కెట్ యార్డ్ లో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన సి సి ఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రారంబించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్దదైన వరంగల్ వ్యవసాయ మార్కెట్లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించుకోవడం సంతోషదాయకమన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే దేశం సంతోషంగా ఉంటుందని దృఢంగా నమ్మి దిగంత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా, గిట్టుబాటు ధర, సబ్సిడీ మీద విత్తనాల పంపిణీ,ఇండస్ట్రియల్ పాలసీని తీసుకురావడం వల్ల రైతులకు ఎంతో మేలు జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు.రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ కు తీసుకొచ్చి గరిష్ఠ ధరను పొందాలని మంత్రి కొండా సురేఖ చెప్పారు. ఎనుమాముల మార్కెట్ కు వచ్చిన పత్తి బస్తాను కొనుగోలు చేస్తామని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. తేమను దృష్టిలో ఉంచుకొని ధర నిర్ణయించడం జరుగుతున్నందున, తేమ వల్ల రైతులు నష్టపోకుండా పరిశీలించేందుకు కమిటీని వేయడం జరిగిందన్నారు. ప్రత్తి విక్రయించిన మూడు నుండి ఐదు రోజుల్లోనే సంబంధిత రైతు బ్యాంక్ అకౌంట్కు నేరుగా డబ్బులు జమవుతాయన్నారు. రైతుల సంక్షేమం కొరకు రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామని, వడ్లు కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతులకు డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. సీసీఐ ద్వారా మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేసేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు ఏ ఇబ్బందీ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారని, వరి, మొక్కజొన్న కేంద్రాలు ప్రారంభించి రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. తేమ పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టాలని చూస్తే ప్రభుత్వం ఉపేక్షించదన్నారు. వ్యవసాయ అధికారుల వద్ద తేమ యంత్రాలు ఉన్నాయని, రైతుల పొలాల వద్దనే తేమ శాతం పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పత్తి రైతులకు నష్టం చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సంవత్సరం 32298 క్వింటాళ్ల పత్తి మార్కెట్ యార్డ్ కు వచ్చిందని, జిల్లాలో మొత్తం 23 జిన్నింగ్ మిల్లులో సామర్థ్యం రోజుకు 4980 బెల్లు అని అన్నారు.మద్దతు ధర 8110 రూపాయలు కల్పించడం జరిగిందని, తేమశాతం 8 శాతానికి మించ కూడదని, ఇంటి వద్దనే పత్తి ఆరబెట్టుకుని నాణ్యతగా పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రైతుల సౌకర్యార్థం ఆన్లైన్లోనే రైతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఏఈఓ ల ద్వారా చేపట్టి రైతులకు జిన్నింగ్ మిల్లుల వద్ద వేచి ఉండే ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రత్తిని అమ్ముకునేవా రైతులు నేరుగా మార్కెట్ కు మిల్లులకు రాకుండా కిసాన్ కపాస్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని ఆయా మిల్లులకు కేటాయించిన తేదీల్లో అమ్ముకోవాలన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1800 5995779, వాట్సప్ నెంబర్ 889728 1111 కు సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు.ఈ సందర్భంగా ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు.అనంతరం వ్యవసాయ మార్కెట్లో అగ్రిటెక్ ను సందర్శించి వ్యవసాయంలో ఆధునీకరణపై ప్రదర్శించిన వ్యవసాయానికి సంబంధించిన వివిధ రకాలైన యంత్రాలు, పనిముట్లు పరికరాలను పరిశీలించిన మంత్రి వ్యవసాయంలో వినూత్న పద్ధతులను పాటించి సాంకేతికతను వినియోగించుకొని అగ్రిటెక్లో ఉన్న యంత్రాలను రైతులు సబ్సిడీ ధరలపై కొనుగోలు చేసి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను పొందాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, సిసిఐ జనరల్ మేనేజర్ మోహిత్ శర్మ, మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ,డిసిఓ నీరజ, కాటన్ కొనుగోలు అధికారి కృష్ణారెడ్డి, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, మార్కెటింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## పెళ్లి కావడం లేదని పురుగుమందు తాగి యువకుడు ఆత్మహత్య

**వరంగల్ జిల్లా (పర్వతగిరి) జై భీమ్ న్యూస్**

పెళ్లి కావడం లేదన్న మనస్తాపంతో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన దారుణ ఘటన వరంగల్ జిల్లాలో జరిగింది. పర్వతగిరి మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన నీలం రాజు (30) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, పెళ్లి జరగకపోవడం వల్ల తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ నెల 11న గ్రామంలోని బావి వద్ద పురుగుమందు తాగి ప్రాణం తీసుకునే ప్రయత్నం చేశాడు. అటుగా వెళ్తున్న వ్యక్తి గమనించి, వెంటనే రాజును హనుమకొండలోని మెడికవర్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ చివరకు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు పర్వతగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



# అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలి






**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఓపెన్ చేయాలి**

**రాబోయే 2 రోజుల పాటు తుపాన్ కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం**

**2 రోజుల పాటు పంట కోతలు వాయిదా వేసుకోవాలి**

**పత్తి , ధాన్యం, మొక్కజోన్న వంటి పంటల కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,తుమ్మల నాగేశ్వర రావు**

**(హనుమకొండ) జై భీమ్ న్యూస్**

తుఫాన్ కారణంగా కురిసే అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం హైదరాబాద్ నుంచి పత్తి , ధాన్యం, మొక్కజోన్న వంటి పంటల కొనుగోలు పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, సీ.ఎస్ కే.రామ కృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి హనుమకొండ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ , అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాబోయే 2 రోజుల పాటు తుపాన్ ప్రభావంతో మన రాష్ట్రంలో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. జిల్లాలో ఉన్న వరి, పత్తి, మొక్కజోన్న పంట కొనుగోలు కేంద్రాల వద్ద వర్షాల కారణంగా ఎటువంటి నష్టం వాటిల్లకుండా జిల్లా కలెక్టర్ లు జాగ్రత్తలు పాటిస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని అన్నారు. నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం 100% ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతుల కొరత ఎక్కడైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా సజావుగా కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు.పంట కొనుగోలు ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలు, వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు సివిల్ సప్లై కమిషనర్ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. పంట కొనుగోలు విషయంలో చిన్న తప్పు, అక్రమాలకు కూడా ఆస్కారం లేదని, ఎవరైనా సరే కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, తుఫాన్ ప్రభావంతో రాబోయే 2 రోజుల పాటు తూర్పు తెలంగాణ ప్రాంతంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున పంట కోతలు వాయిదా వేయాలని మంత్రి రైతులకు విజ్ఞప్తి చేశారు. కోతలు చేసిన మొక్కజోన్న, వరి వంటి పంటలు నాణ్యతా ప్రమాణాలు ఉంటే వెంటనే కాంటా వేసి కొనుగోలు చేయాలని, పంట తరలింపుకు వాహనాల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మార్కెట్ కు చేరిన పంట అకాల వర్షాలకు తడవకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చించామని నిజామాబాద్, ఆదిలాబాద్ ప్రాంతాలలో సోయాబీన్ కొనుగోలుకు సైతం కేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత కలెక్టర్ లకు మంత్రి తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతుల కల్లాల వద్ద తేమ శాతం పరిశీలించి నాణ్యత ప్రమాణాలు ఉంటేనే కొనుగోలు కేంద్రాలకు పంట తీసుకుని వచ్చేలా చూడాలని అన్నారు. వాతావరణ పరిస్థితులను గమనిస్తూ పత్తి, వరి పండించిన రైతులు తమ పంట ఉత్పత్తులను ఆరబెట్టుకోవాలని మంత్రి సూచించారు. 12% కంటే ఎక్కువ తేమ ఉంటే సిసిఐ కేంద్రంలో పత్తి కొనుగోలు చేయరని అన్నారు. మన రైతులకు నష్టం కల్గవద్దని వీలైనంతవరకు పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని అన్నారు. సీ.ఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, ధాన్యం, పత్తి, మొక్కజోన్న పంటలను రైతుల దగ్గర నుంచి ప్రభుత్వం మద్దతు ధర అందించి పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తుందని అన్నారు. రాబోయే 45 రోజుల నుంచి 2 నెలల కాలంలో ధాన్యం కొనుగోలు ఉధృతంగా జరగనుందని, అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ సజావుగా కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో సిసిఐ కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల నుంచి పత్తి కొనుగోలు చేస్తున్నామని అన్నారు. రాబోయే 2 నుంచి 3 రోజుల పాటు ఏపి లో వస్తున్న తుపాన్ ప్రభావం మన రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలపై అధికంగా పడే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద పంట నష్టం కాకుండా జాగ్రత్తపడాలని సీ.ఎస్ సూచించారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా ప్రస్తుతం పత్తి కొనుగోలు కోసం స్లాట్ బుకింగ్ జరుగుతుందని, ప్రతి గ్రామం లో వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతుల అప్ డేట్ మొబైల్ నెంబర్ వివరాలు సేకరించి షెడ్యూల్ ప్రకారం పత్తి కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు.కపాస్ కిసాన్ యాప్ లో కౌలు రైతుల వివరాలను ప్రత్యేకంగా నమోదు చేసేందుకు వ్యవసాయ విస్తరణ అధికారుల లాగిన్ లో అవకాశం కల్పించామని అన్నారు. పతి పంట పండించిన కౌలు రైతులు తమ వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారికి అందించాలని సి.ఎస్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్డిఓ. మేన శ్రీను, డి.సి.ఓ. సంజీవరెడ్డి, డి.ఏ.ఓ. రవీంద్ర సింగ్ సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భీమారం శ్యామల చెరువులో నాలా పాయింట్లు గుర్తించిన అధికారులు

**ఆక్రమణలపై కఠిన చర్యలు తప్పవు... అధికారులు హెచ్చరిక**



**భీమారం, అక్టోబర్ 27 (జై భీమ్ న్యూస్):**

భీమారం గ్రామ పరిధిలోని శ్యామల చెరువు వద్ద నాలా మార్గాల ఆక్రమణలపై వస్తున్న ప్రజా ఫిర్యాదుల నేపథ్యంలో అధికారులు చర్యలకు దిగారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు సోమవారం ఎడి అధికారుల బృందం చెరువును సందర్శించి, నాలా పాయింట్లను గుర్తించే కార్యక్రమం చేపట్టింది. అధికారులు ప్రత్యేక సాంకేతిక పరికరాల సహాయంతో చెరువు నుంచి బయటకు వెళ్లే నీటి ప్రవాహ దారులను (నాలా పాయింట్లు) గుర్తించారు. చెరువు కట్ట నుంచి ఎస్‌బీఐ బ్యాంక్ వరకు నాలా ప్రవహించే మార్గంలో విస్తృతంగా పరిశీలన జరిపి, హద్దులను స్పష్టంగా గుర్తించారు. చెరువు పరిసర ప్రాంతాల్లో కొన్ని చోట్ల అక్రమ నిర్మాణాలు, నాలా మార్గంలో అడ్డంకులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా వారు గ్రామస్తులకు స్పష్టంగా తెలియజేస్తూ నాలాపై ఎవరైనా ఆక్రమణలు చేసినా కఠిన చర్యలు తప్పవు. చట్టపరంగా ఎటువంటి రాయితీ ఇవ్వము. నాలాపై నిర్మించిన కట్టడాలు, గోడలు, అడ్డంకులను తొలగించే చర్యలు త్వరలో ప్రారంభిస్తాం అని హెచ్చరించారు. అధికారుల ఈ చర్యకు గ్రామ ప్రజలు విశేషంగా స్పందించారు. చెరువు రక్షణ చర్యలు ప్రారంభించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు అధికారుల పట్ల కృతజ్ఞతలు తెలిపారు. గ్రామానికి జీవనాడిగా ఉన్న శ్యామల చెరువు శుభ్రత, నీటి పారుదల వ్యవస్థలు పునరుద్ధరించబడాలని గ్రామస్థులు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులలో బూర సారంగపాణి గౌడ్, కార్పొరేటర్ జక్కుల రజిత, జక్కుల వెంకటేశ్వర్లు, సంగాల విక్టరీ బాబు, అటికం రవీందర్ గౌడ్, నాతి రమేష్ గౌడ్, పప్పుల రమేష్, వల్లాల శ్రీనాథ్, గుంజే సాయికుమార్ తదితరులున్నారు. అనంతరం గ్రామ ప్రజలు మాట్లాడుతూ ు శ్యామల చెరువు ఆక్రమణలు తొలగించి, పునరుద్ధరణ పనులు చేపడితే భీమారం ప్రాంతానికి తిరిగి నీటి సమృద్ధి వస్తుంది. ప్రభుత్వం ఈ దిశగా కొనసాగాలి అని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం చేపట్టిన ఈ పరిశీలన చర్యలు ప్రజల్లో నమ్మకాన్ని పెంచాయి. చెరువును ఆక్రమణల నుంచి రక్షించడం, నీటి వనరులను సంరక్షించడం వంటి కార్యక్రమాలకు గ్రామస్థులు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## మడికొండ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

అమరవీరుల సంస్మరణ దినోత్సవాల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, సెంట్రల్ జోన్ డీసీపీ అంకిత్ ఐపీఎస్ సలహా, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి సూచనలతో మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓపెన్ హౌస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మడికొండ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ నాయకత్వం వహించారు. మడికొండ బాయ్స్ హైస్కూల్, గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులను పోలీస్ స్టేషన్‌కు ఆహ్వానించి పోలీస్ కార్యకలాపాలపై అవగాహన కల్పించారు. పోలీస్ స్టేషన్ అంటే భయపడే ప్రదేశం కాదని, ప్రజలు ఎప్పుడైనా తమ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కి రావచ్చని, స్టేషన్ తలుపులు ఎల్లప్పుడూ ప్రజల కోసం తెరిచే ఉంటాయని విద్యార్థులకు వివరించారు. ఇన్‌స్పెక్టర్ కిషన్ పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను విద్యార్థులకు చూపిస్తూ ు జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ ఇండెక్స్, సన్నిహిత రిజిస్టర్, రైట్ గేర్ ఎక్విప్‌మెంట్, విహెచ్‌ఎఫ్ సెట్ వంటి రికార్డులు, పరికరాల వినియోగం గురించి వివరించారు. అలాగే సమాజంలో జరుగుతున్న బాల్య వివాహాలు, ఈవ్‌టీసింగ్, గుట్కా, గుడుంబా, గాంబ్లింగ్ వంటి సామాజిక దురాచారాలపై పోలీస్ శాఖ కఠిన వైఖరి ఉంటుందని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలు, మద్యం సేవించి వాహనం నడపడం వంటి తప్పిదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ఆన్లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో, అపరిచితులపై నమ్మకం ఉంచరాదని, ఎవరైనా మోసపోతే వెంటనే 1930కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్‌తో పాటు ఎస్ఐలు రాజ్‌కుమార్, రామ్‌మోహన్, పోలీస్ సిబ్బంది మరియు సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.




## కబ్జాలు చూస్తూ ఊరుకుండట్లే హైడ్రాకు వచ్చి ఫిర్యాదు చేస్తున్నారు

**హైడ్రా ప్రజావాణికి 52 ఫిర్యాదులు**

**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

కబ్జాలు జరుగుతుంటే నగర ప్రజలు చూస్తూ ఊరుకోవడంలేదు. నేరుగా హైడ్రా కార్యాలయానికి వచ్చి ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్నారు. రహదారి బంద్ అయితే ఫొటోలు తీసి మరీ చూపిస్తున్నారు. చెరువుల్లో ఆక్రమణలు జరుగుతుంటే వీడియోలు పెడుతున్నారు. ఎవరెవరికి ఫిర్యాదు చేశారో కూడా చెప్పి సాక్ష్యాలను చూపిస్తున్నారు. దశాబ్దాల నాటి సమస్యలకు గంటల్లో, రోజుల్లో పరిష్కారం చూపుతున్నారంటూ హైడ్రాకు కితాబిస్తున్నారు. ఆ నమ్మకంతో వస్తున్నామంటూ పలువురు ఫిర్యాదు చేస్తున్నారు. ఇలా సోమవారం హైడ్రా ప్రజావాణికి 52 ఫిర్యాదులందాయి. చాలామంది బాహాటంగా ఫిర్యాదు చేస్తుంటే.. మరి కొంతమంది తమ వివరాలు బయటపెట్టవద్దని విచారణాధికారులకు సూచిస్తున్నారు. బాలానగర్ మండలం కూకట్‌పల్లిలోని హస్మత్‌పేట విలేజ్‌లో ప్రభుత్వానికి చెందాల్సిన 10 ఎకరాలు కబ్జా చేసేస్తున్నారంటూ హైడ్రాకు ఫిర్యాదు అందింది. తూములు మూసేసి.. అలుగులు ఎత్తు పెంచడంతో చెరువు పై భాగంలో ఉన్న భూములు, లే ఔట్‌లు నీట మునగుతున్నాయని కొంతమంది, చెరువుల్లో మట్టి పోసి ఎకరాలకొద్దీ కబ్జా చేస్తున్నారంటూ మరికొంతమంది ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ నేరుగా పరిశీలించి సంబంధిత అధికారులకు పరిష్కార బాధ్యతలను అప్పజెప్పారు.

**ఫిర్యాదులు ఇలా..**

శంషాబాద్ మండలంలోని పెద్దగోల్కొండ గ్రామం పరిధిలోని సరసింహకుంట తూములు మూసేసి.. అలుగు ఎత్తు పెంచడం వల్ల ఎఫ్.టీ.ఎల్ కంటే ఎక్కువ నీరు నిలిచి తమ పంట పొలాలు మునిగిపోయాయని ఆ గ్రామ ప్రజలు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. వాస్తవంగా చెరువు ఎంత విస్తీర్ణంలో ఉందో అంతే నీరు నిండేలా చూసి తమ పొలాలను రక్షించాలని కోరారు. చెరువు స్థాయికి మించి నిండడంతో ఆ నీరు ఔటర్ రింగు రోడ్డు ఎగ్జిట్ 15 వద్ద సర్వీసు రోడ్డును ముంచెత్తుతోందని.. దీంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ??సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ, మండలంలోని బీరంగూడలో ఉన్న శాంబుని కుంట కబ్జాలకు గురి అవుతోందని స్థానికులు ఫిర్యాదు చేశారు. సర్వే నంబరు 756లో ఉన్న ఈ చెరువు వాస్తవ విస్తీర్ణం 22.11 ఎకరాలు కాగా.. ప్రస్తుతతం ఆరేడు ఎకరాలకు పరిమితమైందని వాపోయారు. చెరువులో మట్టిపోసి ఆక్రమణలకు పాల్పడుతున్నారని హైడ్రా చర్యలు తీసుకోకపోతే ఆ చెరువు కనుమరుగౌతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

సాగర్‌రోడ్డులో ఉన్న యశోదనగర్ కాలనీలో శివారు ఇంటి స్థలాల వారు రోడ్డును కలిపేసుకుని దారి లేకుండా చేస్తున్నారని యశోదనగర్ కాలనీ రెసిడెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. మరో రోడ్డును ఆక్రమించేసి 107 గజాల ప్లాట్ స్థలంగా చూపిస్తున్నారని పేర్కొన్నారు. దీంతో లే ఔట్‌లోని రహదారులు దాటాలంటేనే కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోందని వాపోయారు. ??కూకట్‌పల్లి ప్రాంతంలో పరికి చెరువులో సుమారు 12 ఎకరాల మేర రాత్రికి రాత్రి మట్టిపోసి నింపుతున్నారని.. నంబరు ప్లేటు లేని వాహనాలను వినియోగిస్తున్నారని అక్కడి నివాసితులు ఫిర్యాదు చేశారు. 18 అంతస్తుల అపార్టుమెంట్ ను నిర్మించి అమ్మేసేందుకు సిద్ధం అవుతున్నారని.. వెంటనే హైడ్రా ఆపాలని కోరారు. లేని పక్షంలో అందులో ప్లాట్లు కొన్న వారు మోసపోయే ప్రమాదం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ??అమీన్‌పూర్ పెద్ద చెరువులోకూడా మట్టిపోసి.,భవన నిర్మాణాలు చేపడుతున్నారని,అడ్డుకున్న తమపై దాడి చేయడమే కాకుండా.. స్థానిక పోలీసు స్టేషన్లో కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పలువురు ఫిర్యాదు చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని బాలానగర్ మండలం, హస్మత్‌పేట్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమణలపై ఓల్డ్ బోయిన్‌పల్లి నివాసులు హైడ్రా ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్ 1లోని 28.28 ఎకరాల ప్రభుత్వ భూమిని స్థానిక రాజకీయ నాయకులు ఆక్రమించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. నిజాం కాలం నాటి చారిత్రక ప్రాధాన్యం ఉన్న ఈ భూమిని 1953లో పురావస్తు శాఖ గజిట్ బుక్ లో కూడా యాడ్ చేసింది. కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన స్థానిక నాయకులతో పాటు వారి అనుచరులు ఈ భూమిని రియల్ ఎస్టేట్ వెంచర్‌గా మలచి చిన్నచిన్న ప్లాట్లుగా అమ్మేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.



## మహిళ సంఘాల భూమిని కాపాడాలని హనుమకొండ కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా

**భూ కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**




**హన్మకొండ జిల్లా (హసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

హసన్ పర్తి మండలం మునిగిపల్లె గ్రామ గ్రామైక్య డ్వాక్రా సభ్యులకు భూములను రక్షించాలని ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాయక్ మునిపల్లె గ్రామ అధ్యక్షులు నదునూరి కిషన్ మాట్లాడుతూ.. 2004వ సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వము చింతగట్టు రెవెన్యూ గ్రామ శివారు సర్వేనెంబర్ 120%ఎ% మరియు 120%ణ%/1 లలో 12 ఎకరాల 30 గుంటల భూమిని కేటాయించడం జరిగింది అప్పటి ఎంఆర్ఓ సర్వే చేసి హద్దులు వేయడం జరిగింది అదేవిధంగా డి ఆర్ డి ఏ ద్వారా మోటరు కరెంటు పోల్స్ వేసి ఆ భూమిలో ఉన్న చెట్లను కొట్టివేసి చదును చేసుకుని పంటలు పండిస్తూ గత 20 సంవత్సరాల నుండి కాస్తులో ఉంటున్నాము గత పది రోజుల క్రితం చింతగట్టుకు చెందిన నద్దునూరి నాగరాజు మా భూమిలో ఉన్నటువంటి మోటారు కరెంటు స్తంభం ధ్వంసం చేయడం జరిగింది భూమి చుట్టూ ఫంక్షనింగ్ చేసి అందులో ఉన్నటువంటి మట్టిని అమ్ముకుంటున్నారు మహిళా సంఘాలకు కేటాయించిన భూమిని కబ్జాకు పాల్పడుతున్న నాగరాజు పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని మహిళా సంఘాల సభ్యులకు పట్టా పాస్ బుక్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో మహిళ సంఘాల సభ్యులు నదునూరి సరోజన స్వప్న సులోచన ఐలమ్మ స్వరూప సంధ్య యమునా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# వరస బైక్ దొంగతనాలు చేస్తున్న ముఠా అరెస్ట్

**హన్మకొండ టాస్క్‌ఫోర్స్ పోలీసుల విజయం**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**



హన్మకొండ టాస్క్‌ఫోర్స్ పోలీసులు మరోసారి తమ దర్యాప్తు నైపుణ్యాన్ని చాటుకున్నారు. జిల్లాలో వరుసగా జరుగుతున్న మోటార్ బైక్ దొంగతనాలపై దృష్టి సారించిన టాస్క్‌ఫోర్స్ బృందం ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించి దొంగల ముఠాను అరెస్ట్ చేసింది. పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ దేవేందర్, సబ్‌ఇన్‌స్పెక్టర్ ఇశ్వర్ పర్యవేక్షణలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో మూడు మంది నిందితులు ు కుల్లే సాయినాయుడు (24), రాజేష్ (28), సందీప్ సాయినాయుడు (21) లను అరెస్ట్ చేశారు. వీరు హన్మకొండ జిల్లా పరిధిలోని పలు ప్రాంతాల్లో బైక్‌లు దొంగిలించి విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నిందితులు బైక్‌లను రాత్రి వేళలో కాలేజీ ప్రాంతాలు, హాస్టళ్ల సమీపాల్లో టార్గెట్ చేసేవారు. అనంతరం ఆ బైక్‌లను తక్కువ ధరలకు విక్రయించేవారు. పోలీసులు నిందితుల వద్ద నుండి కేయూసి పరిధిలో దొంగిలించిన మోటార్ బైక్, అలాగే మూడు గ్రామాల గజులు (బంగారు ఆభరణాలు)ను స్వాధీనం చేసుకున్నారు. అలాగే మరో కేసులో, ముద్దంగి అనిల్ (23) అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. ఈయన 2018 నుండి వరుసగా మోటార్ బైక్‌లను దొంగిలిస్తూ వస్తున్నాడు. గతంలో కూడా పలు కేసుల్లో నిందితుడిగా ఉండి, మళ్లీ దొంగతనాలకు పాల్పడ్డాడని పోలీసులు తెలిపారు. ఈ కేసులో కూడా పోలీసులు మూడు మోటార్ బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ దేవేందర్ మాట్లాడుతూ ు నేరస్థులపై కఠిన చర్యలు కొనసాగుతాయి. ప్రజలు తమ వాహనాలను సురక్షితంగా పార్క్ చేయాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని తెలిపారు. ఈ ఆపరేషన్‌లో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది గోపీకృష్ణ, ఇశ్వర్, సురేష్, మహేందర్, నాగేశ్వరరావు, సుధాకర్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు. వారి వద్ద నుండి 4 మోటార్ బైక్‌లు, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకొన్నారు. పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఈ విజయానికి టాస్క్‌ఫోర్స్ బృందాన్ని అభినందించారు.

# లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు





**67 మద్యం షాపులకు డ్రా తీసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**2025-27 లైసెన్స్ కాలానికి విజయవంతమైన అభ్యర్థుల జాబితా విడుదల**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

వరంగల్ అర్బన్ జిల్లా పరిధిలోని 67 ఏ4 మద్యం షాపుల కేటాయింపులు లాటరీ పద్ధతిలో పూర్తి అయ్యాయి. హనుమకొండలోని అంబేద్కర్ భవన్ లో సోమవారం జరిగిన లాటరీ డ్రా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఐఏఎస్ స్వయంగా పాల్గొని డ్రా తీశారు. ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ డ్రా సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ – ప్రభుత్వం రూపొందించిన విధానాల ప్రకారం పారదర్శకతతో మద్యం షాపుల కేటాయింపులు జరుగుతున్నాయి. ప్రజా సమక్షంలో కంప్యూటరైజ్డ్ లాటరీ ద్వారా దుకాణాల కేటాయింపు జరగడం ప్రభుత్వం నిబద్ధతకు నిదర్శనం," అని తెలిపారు. జిల్లాలోని 67 మద్యం షాపులకు గాను మొత్తం 3,175 దరఖాస్తులు అందగా, ఒక్కో షాపుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సమక్షంలో లాటరీ డ్రా నిర్వహించారు. డ్రా ప్రక్రియలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఒక్కొక్క షాపుకు సంబంధించిన టోకెన్ నంబర్‌లను ప్రకటించారు. లాటరీలో ఎంపికైన అభ్యర్థులకు ఎక్సైజ్ శాఖ అధికారులు కేటాయింపు పత్రాలను అందజేశారు. లైసెన్సు పొందిన వారు నిర్ణీత కాలంలో ఫీజులు చెల్లించి దుకాణాల కార్యకలాపాలను ప్రారంభించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

**వరంగల్ అర్బన్ జిల్లాలో 67 మందికి ఏ4 మద్యం దుకాణాల లైసెన్సులు మంజూరు..**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎక్సైజ్ శాఖ ఇటీవల నిర్వహించిన లాటరీ ప్రక్రియ ద్వారా 2025%-%27 లైసెన్స్ సంవత్సరానికి (01.12.2025 నుంచి 30.11.2027 వరకు) వరంగల్ అర్బన్ జిల్లాకు సంబంధించిన విజయవంతమైన అభ్యర్థుల జాబితా విడుదలైంది. జిల్లా స్థాయిలో నిర్వహించిన లాటరీ ప్రక్రియలో మొత్తం 67 దుకాణాలకుగాను లైసెన్సులు మంజూరయ్యాయి. విజేతలలో ు కోలా కవిత, తల్లపల్లి లక్ష్మీశ్రీ, పోచనా స్వామి, అప్పని సుమిత్ర, వి. అనుదీప్, బి. అరవింద్, పాపాని రవీందర్, ఎం. మల్లారెడ్డి, టీ. రవి, వై. రాజేష్, అక్కపెల్లి సాంధ్యారాణి, డి. సుదర్శన్, కొందురి జోష్ణ, గుగులోత్ రవీందర్ నాయక్, పి. రఘు, శ్యామల వెంకటరాం రెడ్డి, పులి సాగర్, వోలమ్ ప్రభుకిరణ్, అన్నపూరం సాయికుమార్, జి. కేశవరావు తదితరులు ఉన్నారు. అదేవిధంగా పోషాల రాధికా, గోట్టిముక్కుల అమన్‌రావు, వొల్లాల మహేందర్, బాథిని సతీష్, ఎస్. నీరజా, కలకోట్ల ఆక్లేశ్, దర్శనాల శారద, కన్నటి వరలక్ష్మి, గోపాల విజయ్‌కుమార్, పోషాల కౌదిన్య, పెరుమండ్ల బిక్షపతి, పొన్నం సతీష్, పి. రమేష్‌రెడ్డి, మేకల యెల్లయ్య, ముడిగొండ వినోద, పాలుసాని వెంకటరావు, గొర్రె రాజు, లావిద్య మమత, పొన్నం వనజా వంటి అభ్యర్థులు కూడా ఎంపికయ్యారు. ఎక్సైజ్ శాఖ అధికారులు ఈ జాబితాను అధికారికంగా ప్రకటిస్తూ, ఎంపికైన అభ్యర్థులు నిర్ణీత కాలంలో ఫీజులు చెల్లించి లైసెన్సు పత్రాలు పొందాలని సూచించారు. లైసెన్సులు 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు చెల్లుబాటు అవుతాయని తెలిపారు.

# ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకపోతే రూ.15 లక్షల జరిమానా

**నిబంధనలు ఉల్లంఘించే ప్రైవేటు విద్యాసంస్థలపై కఠిన చర్యలు**


**ఏపీ ఉన్నత విద్య నియంత్రణ కమిషన్ హెచ్చరిక**

**అమరావతి, అక్టోబర్ 27 (జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలో విద్యార్థుల హక్కులను ఉల్లంఘిస్తూ ప్రైవేటు కళాశాలలు, విద్యాసంస్థలు ఒరిజినల్ సర్టిఫికెట్లు తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు పలు ఫిర్యాదులు అందాయని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య నియంత్రణ మరియు పర్యవేక్షణ కమిషన్ (ఏపి ఎస్.హెచ్.ఈ రెగ్యులటరీ కమిషన్) తీవ్రంగా గమనించింది. ఈ నేపథ్యంలో కమిషన్ స్పష్టంగా హెచ్చరించింది ు విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం నిబంధనలకు విరుద్ధం. ఇలాంటి సంస్థలపై రూ.15 లక్షల వరకు జరిమానా విధిస్తాం. అవసరమైతే సంస్థ గుర్తింపును రద్దు చేసేందుకు విశ్వవిద్యాలయానికి సిఫార్సు చేస్తాం, అని పేర్కొంది. కమిషన్ తెలిపిన ప్రకారం, కోర్సు పూర్తయినా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం, ఫీజులు అధికంగా వసూలు చేయడం వంటి చర్యలు విద్యార్థుల చదువు, ఉద్యోగావకాశాలను తీవ్రంగా దెబ్బతీస్తాయి. కమిషన్ స్పష్టంచేసినట్లు, ప్రస్తుత నిబంధనల ప్రకారం ఎలాంటి విద్యాసంస్థలు విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకోవడం లేదా నిలిపివేయడం అనుమతించబడదు.

**ఫిర్యాదుల కోసం హెల్ప్‌లైన్ నంబర్లు..**

విద్యార్థులు లేదా తల్లిదండ్రులు తమ సమస్యల గురించి క్రింది నంబర్లకు ఫిర్యాదు చేయవచ్చు %- 87126 27318, 08645 - 274445, అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో ఉన్న టోల్‌ఫ్రీ నంబర్లు ు ఏపీ 1100, 100, 1915. అలాగే జిల్లాస్థాయిలో డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ కోర్టు, జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలకు కూడా ఫిర్యాదు చేయవచ్చని కమిషన్ సూచించింది. కమిషన్ అధికారులు విద్యార్థులు ధైర్యంగా ముందుకు వచ్చి తమ సమస్యలను తెలియజేయాలని, ప్రభుత్వము పూర్తిస్థాయి సహాయం అందిస్తుందని తెలిపారు.



# కరీంనగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**రెండు బైకులు ఢీకొని ముగ్గురికి తీవ్రగాయాలు**

**ఒకరి పరిస్థితి విషమం**

**కరీంనగర్, అక్టోబర్ 27 (జై భీమ్ న్యూస్)**



కరీంనగర్ జిల్లా నుస్తులాపూర్ స్టేజ్ వద్ద సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. రోడ్డు దాటుతున్న సమయంలో రెండు బైకులు ఒకదానికొకటి ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. ప్రత్యక్ష సాక్షుల సమాచారం మేరకు, రెండు బైకులు కూడా అధిక వేగంతో ప్రయాణిస్తుండగా, ఒక బైక్ రోడ్డు దాటుతుండగా ఎదురుగా వచ్చిన మరో బైక్ బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతతో రెండు వాహనాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ప్రమాదంలో గాయపడిన వారిని స్థానికులు అంబులెన్స్ సాయంతో సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల ప్రకారం ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటన మొత్తం సమీపంలోని సీసీటీవీ కెమెరాలో రికార్డు కావడంతో ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రోడ్లపై నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం ఎంతటి ప్రమాదాలకు దారి తీస్తుందో ఈ వీడియో మరోసారి గుర్తు చేసింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పోలీసులు డ్రైవర్లను వేగం నియంత్రణలో ఉంచాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ప్రజలకు సూచించారు.

## నార్త్ గుజరాత్ యూనివర్సిటీలో జరుగు ప్రీ రిపబ్లిక్ డే క్యాంపు కు ఎంపికైన కే.యూ ఎన్.ఎస్.ఎస్ వాలెంటర్లు

**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్) :**




అక్టోబర్ 31 నుంచి నవంబర్ 9 మధ్య, గుజరాత్ రాష్ట్రం లోని, పఠాన్ లోని, నార్త్ గుజరాత్ యూనివర్సిటీ లో జరుగు ప్రీ రిపబ్లిక్ డే క్యాంపుకు, కాకతీయ విశ్వవిద్యాలయ ఎంపిక అయినట్టు, విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం. నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు, వీరిలో యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కాలేజీ నుంచి సి హెచ్.అక్షయ శ్రీ, హనంకొండ వాగ్దేవి డిగ్రీ అండ్ పి.జి.కాలేజీ నుంచి సిహెచ్.ప్రీతీ, హనంకొండ కాకతీయ డిగ్రీ కాలేజీ నుంచి యు.శివ, సిర్పూర్ ఖాగజ్ నగర్ నుంచి ఎ. సామ్రాట్, హనంకొండ కిట్స్ కాలేజీ నుంచి ఎం. సంజయ్, హనంకొండ పింగళి మహిళా కాలేజీ నుంచి మహమ్మద్ సనా ఉన్నారు అని, వీరికి కాంటింజెంట్ లీడర్ గా, సుబేదారి, విశ్వవిద్యాలయ పి.జి. కాలేజీ, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కే.కవిత వ్యవహరిస్తుని, వీరిని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం వాలంటీర్ లను అభినందించినట్టు విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ తెలిపారు.

## నేడు కే.యూ రెజ్లింగ్ టీం సెలక్షన్

**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

హన్మకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో 28.10.2025 (మంగళవారం) ఉదయం 8.30 గంటలకు " కాకతీయ యూనివర్సిటీ రెజ్లింగ్ టీం సెలక్షన్" నిర్వహించడం జరుగుతుంది . ఇందులో సెలెక్ట్ అయిన క్రీడాకారులను "ఆల్ ఇండియా ఇంటర్వేర్సిటీ రెజ్లింగ్ ఛాంపియన్షిప్" కు కాకతీయ యూనివర్సిటీ తరపున పంపడం జరుగుతుంది అని, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రొఫెసర్ వై. వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## వైభవంగా భద్రకాళీ దేవస్థానంలో కార్తీక మాస దీపోత్సవం

**లక్ష పుష్పార్చన, సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తుల సందడి**



**వరంగల్, అక్టోబర్ 27 (జై భీమ్ న్యూస్)**

చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానం, వరంగల్ మహానగరంలో కార్తీక మాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకుని వైభవంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం శ్రీ భద్రేశ్వరస్వామివారికి అభిషేకాలు నిర్వహించిన అనంతరం ఆలయంలో లక్ష పుష్పార్చనను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం జరిగిన కార్తీక దీపోత్సవంలో అనేక మంది భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి. భక్తుల నిండిన వాతావరణంలో సంగీతం, నృత్యాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడాయి. దీపోత్సవ కార్యక్రమాన్ని దేవాలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత స్వయంగా మొదటి దీపాన్ని వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ు భక్తుల భాగస్వామ్యంతో కార్తీక దీపోత్సవం ప్రతీ ఏటా భక్తి పరవశంగా నిర్వహించడం దేవస్థానం గర్వకారణం. భక్తులందరికీ ఆమాత భద్రకాళీ ఆశీర్వాదం కలగాలని కోరుకుంటున్నాం అని అన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ వారి ఆదేశాల మేరకు దీపోత్సవంలో పాల్గొన్న ముత్తయిదువులకు వాయినాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త తానువునూరి వీరన్న, లక్ష్మి శ్రీనివాస సేవా ట్రస్ట్ సభ్యులు, దేవాలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు. భక్తులు కార్తీక మాసం ఆధ్యాత్మిక ఉత్సవాలను దర్శించేందుకు ఆలయానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. భద్రకాళీ దేవస్థాన ప్రాంగణం దీపాల కాంతులతో మిణుగురులా మెరిసిపోయింది.

## పోలీస్ అమరవీరులకు సంగీత బృందం ద్వారా ఘన నివాళి

**హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లో మామునూరు ఫోర్త్ బెటాలియన్ బ్యాండ్ ప్రదర్శన**

**హనుమకొండ, అక్టోబర్ 27 (జై భీమ్ న్యూస్)**



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా హనుమకొండలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం హనుమకొండ ఏసిపి ఆధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్‌లోని డాక్టర్ నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా మామునూరు ఫోర్త్ బెటాలియన్ సిబ్బంది తమ మ్యూజిక్ బ్యాండ్ ద్వారా అమరవీరుల చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. మృదంగాలు, శంఖాలు, బాండ్ మ్యూజిక్‌తో గంభీరంగా సాగిన ఈ కార్యక్రమంలో వాతావరణం మరింత ఆవేదనభరితమైంది. అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకమని, వారి సేవలకు దేశం ఎప్పటికీ ఋణపడి ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఏసిపి, ఎస్సై, పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని అమరవీరులకు నివాళులు అర్పించారు.

జై భీమ్ POWER OF PEOPLE

# ఆనాటి సీన్ ఇప్పటికీ గుర్తుంది




### బాహుబలి నిర్మాణంపై రాజమౌళి

బాహుబలి రెండు పార్టులను కలిపి ఒకే సినిమాగా తీసుకువస్తున్న క్రమంలో ఈ రీ రిలీజ్ సినిమాకు భారీ క్రేజ్ వస్తోంది. రెండు పార్టులను కలపడంతో పాటు కొన్ని కొత్త సీన్లను కూడా యాడ్ చేసినట్టు తెలుస్తోంది. ఇక మూవీని ప్రమోట్ చేయడానికి రాజమౌళి, ప్రభాస్, రానా రెడీ అయిపోయారు. ఈ ముగ్గురూ కలిసి తాజాగా ఓ ఇంటర్వ్యూలో సందడి చేశారు. బాహుబలి సమయంలోని చాలా విషయాలను పంచుకున్నారు. తాజాగా ఇందుకు సంబంధించిన ప్రోమోను రిలీజ్ చేశారు. ఇందులో ప్రభాస్ మాట్లాడుతూ.. పదేళ్లు అవుతోంది కదా.. మీకెలా అనిపిస్తోందని అడిగాడు. తనకు ఇప్పటికీ కొన్ని సీన్లు అలాగే మైండ్ లో ఉండిపోయాయని తెలిపాడు జక్కన్న. మరీ ముఖ్యంగా కట్టప్ప బాహుబలిని చంపడానికి కత్తి పట్టుకున్న టైమ్ లో ఇచ్చిన ఎక్స్ ప్రెషన్లు ఇప్పటికీ తన మైండ్ లో ఉండిపోయాయన్నాడు. అలాగే భళ్లాల దేవుడి విగ్రహాన్ని పైకి లేపే సమయంలో చేతులు వణికాయంటూ ప్రభాస్ గుర్తు చేసుకున్నాడు. ఇక ప్రభాస్ సభలో తల నరికే సీన్ గురించి కూడా మాట్లాడుకున్నారు. ఆ సీన్ మూడో రోజు ప్రభాస్ తల నరుకుతాడని రానా గుర్తు చేశాడు. అవును అది ఆ సీన్ లో చాలా బాగుంటుంది అన్నాడు రాజమౌళి. అవును అది మాట్లాడుకోవడానికి బాగుంది కానీ అంటూ ప్రభాస్ అన్నాడు. అంతకు మించి ప్రోమోలో చూపించలేదు. ముగ్గురూ ఇందులో సరదాగా మాట్లాడుకున్నారు. ఈ ఇంటర్వ్యూ బ్లాస్ట్ కావడం ఖాయం అంటున్నారు ఫ్యాన్స్. 'బాహుబలి: ది ఎపిక్' టైటిల్‌తో ఈ నెల 31న విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రభాస్, రానా స్పెషల్ ఇంటర్వ్యూలో సందడి చేశారు. షూటింగ్ జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఈ క్రమంలోనే ఓ కీలక సన్నివేశం గురించి రాజమౌళి ప్రస్తావించగా.. 'ఇప్పుడు బాగానే ఉంది. కానీ, అప్పుడు..' అంటూ ప్రభాస్ నవ్వులు పూయించారు. తాజాగా ప్రోమో విడుదలైంది. పూర్తి వీడియో త్వరలోనే రిలీజ్ కానుంది.



# మన శంకర్ వరప్రసాద్ గారు

### హాట్ కేకులా బిజినెస్ పార్ట్ పూర్తి

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం 'మన శంకర్ వరప్రసాద్ గారు' అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాని అత్యంత ప్రతిష్టాత్మకంగా మెగాస్టార్ చిరంజీవి కుమార్తె సుష్మితతో పాటు సాహు గారపాటి కూడా నిర్మిస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా రిలీజ్ ప్లాన్ చేయబడిన ఈ సినిమా అనౌన్స్ చేసిన నాటి నుంచి భారీ అంచనాలు ఉన్నాయి. దానికి కారణం అనిల్ రావిపూడి కామెడీ టైమింగ్ అనే చెప్పాలి. ఎందుకంటే, గతంలో ఆయన చేసిన అన్ని సినిమాలు కామెడీ టైమింగ్‌తోనే వర్కౌట్ అయ్యాయి. దానికి తోడు, చివరిగా ఆయన చేసిన విక్టరీ వెంకటేష్ సినిమా, సంక్రాంతికి వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఏకంగా 300 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది. ఈ నేపథ్యంలో, మెగాస్టార్ టైమింగ్‌తో పాటు అనిల్ రావిపూడి కామెడీ టైమింగ్ కూడా సింక్ అయితే, ఈ సినిమాని ఆపేవారే లేరని ప్రచారం. ఈ నేపథ్యంలో సినిమా బిజినెస్ కూడా హాట్ కేకులా పూర్తయినట్లుగా సమాచారం. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ సినిమా నాన్ థియేట్రికల్ రైట్స్ తోనే సినిమా బడ్జెట్ అంతా కవర్ అయిపోయినట్లుగా తెలుస్తోంది. ఈ మధ్యకాలంలో సినిమాల నాన్ థియేటర్ బిజినెస్ గాలిలో దీపంలా మారిపోతున్న తరుణంలో, ఏకంగా షూటింగ్ దశలో ఉండగానే నాన్ థియేట్రికల్ పూర్తి చేసుకోవడం అనేది ఒక ఆసక్తికరమైన పరిణామం అనే చెప్పాలి. ఈ సినిమా డిజిటల్ రైట్స్ జీ సంస్థ దక్కించుకున్నట్లుగా సమాచారం. నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమా సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రంగం సిద్ధమవుతోంది.

# బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రచారంపై రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు

### ఇంటింటికీ పోలింగ్ చిట్టీలు పంపిణీ, పత్రిక - న్యూస్‌లో అడ్డగోలుగా ప్రచారం ఆరోపణ

హైద్రాబాద్, అక్టోబర్ 27 (జై భీమ్ న్యూస్)

అసెంబ్లీ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీ ఆచరణపై కాంగ్రెస్ నేతలు ఎన్నికల నియమావళి ఉల్లంఘన ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వేదికలతో పాటు తమకు అనుబంధంగా ఉన్న మీడియా సంస్థలు ఎ పత్రికలో, న్యూస్ ఛానల్‌లలో అడ్డగోలుగా ప్రచారం చేస్తోందని కాంగ్రెస్ నాయకులు రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, సామ రామ్మోహన్ రెడ్డి లు సంయుక్తంగా రిటర్నింగ్ అధికారిని కలసి ఫిర్యాదు పత్రం అందజేశారు. కాంగ్రెస్ నాయకులు పేర్కొంటూ ఎఎన్నికల నియమావళి అమలులో ఉన్న సమయంలో బీఆర్ఎస్ పార్టీ అధికార దుర్వినియోగం చేస్తోంది. పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి 'పోలింగ్ చిట్టీలు' పేరుతో ఓటర్ల వివరాలు సేకరిస్తున్నారు. అదే సమయంలో సోషల్ మీడియా వేదికలపై, బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉన్న మీడియా సంస్థల ద్వారా ఎన్నికలపై ప్రభావం చూపే విధంగా ప్రచారం సాగుతోంది, అని ఆరోపించారు. రిటర్నింగ్ అధికారిని ఈ అంశంపై వెంటనే చర్యలు తీసుకోవాలని, సంబంధిత సోషల్ మీడియా అకౌంట్లు, మీడియా ప్లాట్‌ఫారమ్‌లను ఎన్నికల కోడ్ ఉల్లంఘన కింద విచారణకు లోనుచేయాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. ఇక బీఆర్ఎస్ వర్గాలు మాత్రం ఈ ఆరోపణలను కొట్టి పారేస్తూ, పార్టీ తరపున ఎటువంటి అక్రమ ప్రచారం జరగడం లేదు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల భయంతో తప్పుడు ప్రచారం చేస్తోంది అని ప్రతిస్పందించాయి. రాజకీయ వర్గాలు మాత్రం ఈ ఫిర్యాదుతో రాష్ట్ర ఎన్నికల రంగం మరింత వేడెక్కిందని వ్యాఖ్యానిస్తున్నాయి.




# బాబీ కొల్లి చిరు కాంబినేషన్‌లో మెగా 158

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం పలు భారీ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. ఆయన లైన్‌లో ఉన్న అత్యంత ఆసక్తికర చిత్రాల్లో ఒకటి దర్శకుడు బాబీ కొల్లి (కె.ఎస్. రవీంద్ర) దర్శకత్వంలో రూపొందనున్న చిత్రం. చిరు జన్మదినం సందర్భంగా ఈ సినిమాను ప్రకటించడంతో మెగా ఫ్యాన్స్‌లో భారీ ఎ÷-జగ్జైట్‌మెంట్ నెలకొంది. 'వాల్తేరు వీరయ్య' విజయానంతరం బాబీ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం మరో సూపర్ హిట్ అవుతుందనే నమ్మకం అభిమానుల్లో ఉంది. ఇప్పటికే విడుదలైన కాన్సెప్ట్ పోస్టర్ 'బ్లడీ బెంచ్‌మార్క్ సెట్ చేసిన బ్లేడ్' అనే ట్యాగ్‌లైన్‌తో మెగా మాస్ హిస్టీరియాను పెంచింది. రక్తంతో తడిసిన చిలుక ఆకారం, గొడ్డలి డిజైన్ చూసి ఇది రస్టిక్ మాస్ యాక్షన్ డ్రామా అని అభిమానులు అంచనా వేస్తున్నారు. ఇక ఈ సినిమాలో చిరంజీవితో పాటు మరో స్టార్ హీరో కూడా కీలక పాత్రలో నటించబోతున్నారని సోషల్ మీడియాలో వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం, కోలీవుడ్ స్టార్ హీరో కార్తీ ఈ సినిమాలో భాగమవుతున్నాడని తమిళ వర్గాలు పేర్కొన్నాయి. ఇది కేవలం గెస్ట్ రోల్ కాదు, ఫుల్ లెంగ్త్ పవర్‌ఫుల్ క్యారెక్టర్ అని టాక్. చిరు కార్తీ స్క్రీన్ షేర్ చేస్తారన్న ఈ వార్త మెగా ఫ్యాన్స్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. ప్రస్తుతం ఈ మూవీ ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉంది. మలయాళ బ్యూటీ మాళవికా మోహనన్ హీరోయిన్‌గా నటిస్తారని వార్తలు వస్తున్నాయి. ఇక బాలీవుడ్ యాక్టర్-డైరెక్టర్ అనురాగ్ కశ్యప్ కూడా కీలక పాత్రలో కనిపించనున్నారని టాక్.సంగీతాన్ని ఎస్. థమన్ అందించనున్నారు. ఇటీవలే ఆయన ఒక ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని ధృవీకరించారు. 'మెగా 158' చిత్రాన్ని 2027 సంక్రాంతికి విడుదల చేసేలా షూటింగ్ షెడ్యూల్‌ను ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.త్వరలోనే ఈ భారీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు, నటీనటుల జాబితా అధికారికంగా వెల్లడించనున్నట్లు చిత్ర బృందం తెలిపింది.



# గర్ల్‌ఫ్రెండ్‌లో గెస్ట్ రోల్‌ను తిరస్కరించిన వంగా

నేషనల్ క్రష్ రశ్మికా మందణ్ణ నటించిన హిందీ మూవీ 'థామా'వంద కోట్ల క్లబ్ లో చేరింది. మ్యాడ్ డాక్ ఫిలిమ్స్ బ్యానర్ నుండి ఇటీవల కాలంలో వచ్చిన సూపర్ హిట్ చిత్రాల సరసన ఇది చేరకపోయినా... రశ్మిక అభిమానులు మాత్రం ఆమె పోషించిన బేతాళు రాలి పాత్ర కొత్తగా ఉందని ఆనందిస్తున్నారు. ఇదిలా ఉంటే... రశ్మిక నటించిన మరో చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్' నవంబర్ 7న పాన్ ఇండియా స్థాయిలో జనం ముందుకు రాబోతోంది. దీన్ని అల్లు అరవింద్ సమర్పణలో నిర్మించారు. నటుడు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో ఓ కీలక పాత్రను చేయమని ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగను అడిగారట. ఈ విషయం గురించి దర్శకుడు రాహుల్ ఇటీవల మాట్లాడుతూ, 'ఈ సినిమాలో అతిథి పాత్రను మించిన ఓ కీలకమైన పాత్ర ఒకటి ఉంది. అది సందీప్ రెడ్డి వంగ చేస్తే కొత్తగా ఉంటుందనిపించింది. ఆయనలో మంచి నటుడు కూడా ఉన్నాడని నా నమ్మకం. అదే ధైర్యంతో ఆయన్ని అప్రోచ్ అయ్యాను. అయితే సందీప్ ఈ ఆఫర్ ను సున్నితంగా తిరస్కరించాడట. అతిథి పాత్రలో సరదాగా ఒకటి రెండు సీన్స్ అంటే ఓకే కానీ... నాలుగైదు సీన్స్ చేయడం కష్టమే' అని చెప్పేశాడట. దాంతో రాహుల్ రవీంద్రన్ ఆ పాత్ర చేయమని ప్రముఖ నటుడు 'వెన్నెల' కిశోర్ ను కోరాడట. ఎందుకంటే... 'వెన్నెల' కిశోర్, రాహుల్ రవీంద్రన్ మధ్య మంచి స్నేహం ఉంది. మాములూ గా అయితే రాహుల్ రవీంద్రన్ మాటను 'వెన్నెల' కిశోర్ ఎప్పుడూ కాదని చెప్పడు. కానీ ఆ పాత్రకు ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని, కమెడియన్ ఇమేజ్ ఉన్న తాను అలాంటి సీరియస్ పాత్ర చేస్తే జనం యాక్సెప్ట్ చేయరని కిశోర్ స్పష్టం చేశాడట. దాంతో ఇక గత్యంతరం లేక తానే ఆ పాత్రను చేశానని రాహుల్ తెలిపాడు. ఇటీవల వచ్చిన 'ది గర్ల్ ఫ్రెండ్' ట్రైలర్ లో రాహుల్ రవీంద్రన్ కనిపించాడు. నిజానికి తాను మల్టిపుల్ టాస్క్ చేయలేనని, అందుకే దర్శకత్వం, నటన ఒకేసారి చేయడం ఇష్టముండేది కాదని రాహుల్ రవీంద్రన్ తెలిపాడు. తాను గతంలో దర్శకత్వం వహించిన 'చి.లా.సౌ.', 'మన్మధుడు -2' చిత్రాలలో అందుకే నటించలేదని తెలిపాడు. కానీ ఈ సినిమాలో మాత్రం ఆ పాత్ర చేయకతప్పలేదని అన్నాడు. నిజానికి రాహుల్ ఫస్ట్ ఛాయిస్ అయిన సందీప్ రెడ్డి వంగా ఈ పాత్రను చేసి ఉంటే... సినిమాకు ఖచ్చితంగా ప్లస్ అయ్యి ఉండేది. ఎందుకంటే... 'పుష్ప' సినిమా తర్వాత హిందీలో రష్మికా మందణ్ణకు మళ్ళీ ఆ రేంజ్ హిట్ ఇచ్చిన సినిమా 'యానిమల్'. దాని దర్శకుడు సందీప్ రెడ్డి వంగ, రశ్మిక స్క్రీన్ షేర్ చేసుకుని ఉంటే... ఖచ్చితంగా అది ఉత్తరాది ఆడియెన్స్ లోనూ క్యూరియాసిటీ క్రియేట్ చేసి ఉండేది.